టెలిఫోన్ నంబరు: 247.

ఆంధ్రపత్రిక

కె. వీరోగారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

302273

Regd. No. M. 1118 FOUNDER: DESODHARAKA K. NAGESWARARAO సంపుటం 51 సంచిక 274

శుక్రవారం 8-1-1965 ★ THE ANDHRA PATRIKA 6 పుటలు: 8 పైసలు

చిన్నరైతులకు సహాయకార్యక్రమం: దుర్గాపూర్ కాంగ్రెస్‌సభకు తీర్మానం

కాశ్మీర్ సమస్యను పరిష్కరించకపోతే...

సమితినుంచి పాక్ నిష్క్రమణ

జకార్తా, జనవరి 7:

ఐక్యరాజ్యసమితిగనుక కాశ్మీర్ సమస్యను పరిష్కరించలేకపోతే, పాకిస్తాన్ కూడా ఇండోనీషియాలాగానే సమితినుంచి నిష్క్రమించవచ్చునని "సూలూ ఇండోనీషియా" అనే వలుకుబడిగల పత్రిక వ్రాసింది.

ఇప్పుడు ఇండోనీషియాపెట్టిన ఒరవడిని ఆరబ్‌రాజ్యాలు, ఆఫ్రికారాజ్యాలు. దక్షిణ అమెరికారాజ్యాటకూడా అనుసరించవచ్చునని కూడా ఈపత్రిక వ్రాస్తున్నది.

భద్రతాసంఘంలో మలేషియాకు సభ్యత్వం ఇవ్వాలిగాని, మలేషియాకు కాదు అని ఈ పత్రికవాదిస్తున్నది.

ఇండోనీషియా విదేశాంగమంత్రి సమితిలోంచి తమదేశం నిష్క్రమణ నిర్ణయాన్ని గురించి రష్యా, చెకోస్లొవేకియా, చైనా, పాకిస్తాన్, పోలండు రాయబారులకు వివరించి ఇచ్చారు.

ఇది ఇట్లావుండగా ఆక్రమిత పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ హమీద్‌ఖాన్ సోమవారంనాడు పాక్ ఆధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్‌తో కలుసుకొని మంతనాలు సాగించారు. కాశ్మీర్‌ను విలీనం చేసుకోడానికి భారత్ సిగ్గుమాలిన చర్యలకు ప్రతిగా తగుచర్యలు అవలంబించేమయంలో "ఆజాద్ కాశ్మీర్"కు అన్నివిధాల సహాయపడుతుగలమని శ్రీ అయూబ్‌ఖాన్ తనకు హామీ ఇచ్చినట్లు పత్రికావిలేఖరులకు తెలియజేశారు.

కాశ్మీర్‌సమస్యపై సోమవారంనాడు రావల్‌పిండిలో ఉన్నతస్థాయి చర్చలు జరిగాయి. ఈ చర్చలలో కాశ్మీర్ పరిస్థితి విషయంలో తీసుకునవలసిన చర్యలుకన్నిటిని, కొన్నిముఖ్యమైనవిషయాలు చేయబడినట్లు తెలుస్తున్నది.

సమితిలో కాశ్మీర్‌కు న్యాయం జరగలేదని, ఇప్పుడు శ్రీ అయూబ్‌ఖాన్ కొన్ని గట్టిచర్యలు తీసుకోవచ్చునని కూడా శ్రీ హమీద్‌ఖాన్ అన్నారు.

ఆరోపణలు త్రోసివేత

చైనాకు భారత్ జవాబు

న్యూఢిల్లీ, జనవరి 7: సిక్కిం సరిహద్దు పోడవునా భారత్ పైనికులు అక్రమప్రవేశం జరిపినట్లు చైనా చేసిన ఆరోపణలను భారత్ ఖండిస్తూ త్రోసివేయగలదని వేడిక్కడ అధికారవర్గాలు తెలియజేసినవి. చైనా ఆరోపణలు అసత్యము, ఆధారరహితము అని అధికారవర్గాలు విశదపరచినవి. చైనా తన దురాక్రమణను కప్పిపుచ్చేనిమిత్తం కట్టుకథ అల్లినదని అన్నారు.

చైనా తన్నకు భారత్ తన సమాధానాన్ని కొద్దిరోజుల్లో పంపనున్నది.

చైనా పైనికులు సిక్కింపై దురాక్రమణ జరపాలంటుకుంటే ఇంతవరకు భారత్ తీవ్రపరచన తెల్పింది.

హైదరాబాద్, జనవరి 7: హైదరాబాద్ నగర కార్పొరేషన్ సాధారణ సమావేశం ఉపన్నిక సందర్భంగా పోలింగ్ ఫిబ్రవరి21న జరుగుతుంది.

కాంగ్రెస్ నగర్‌లో జేబుదొంగల అరెస్టు

దుర్గాపూర్, జనవరి 7: కాంగ్రెస్ మహాసభల సందర్భంగా నిర్మితమైన కాంగ్రెస్ నగర్‌లో నేడు జేబుదొంగతనాలుచేసే అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు అరెస్టుచేశారు.

ఈ ముఠాకు చెందినవారు పెక్కు బృందాలుగా ఏర్పడి జన సందర్యాలు క్రిక్కిరిసిఉన్న స్థలాలలో జేబులు కొట్టడం ప్రారంభించారనీ, వారిలో కొందరు పిలుపైన సూజ్ఞను, వాటిపై కాంగ్రెస్ జెండ్లను ధరించారనీ పోలీసులు పేర్కొన్నారు.

ఈ దొంగలలో ఒకరు ప్రదర్శనం వద్ద 1700 రూపాయలతో కూడిన పర్సును కాజేస్తుండగా పట్టుకొన్నారు. దొంగలలో కొందరిని పలు విష్కరణ స్థలంలో కాంగ్రెస్ సేవాదళంవారే పట్టుకొన్నారు.

రష్యాకొత్తనాయకులపై అల్బేనియా విమర్శ

టిర్నా, జనవరి 7: సోవియట్ నూతన నాయకులు కూడా క్రుశ్చేవ్‌వంటి రివిజనిస్టులే నని, వారికి వ్యతిరేకంగా రష్యాలోనే ఉద్యమం ప్రబలుతున్నదని అల్బేనియా కమ్యూనిస్టు పార్టీ పత్రిక విన్న వ్యాఖ్యానించింది.

వైవిధ్య అభిప్రాయాలనే తరుచుగా ప్రతిధ్వనిస్తుంటే అల్బేనియా పార్టీ పత్రికలో ప్రచురితమైన వ్యాసం, సోవియట్ నూతన నాయకత్వాన్ని విమర్శిస్తూ క్రుశ్చేవ్‌కు భిన్నంగా వ్యవహరిస్తున్నట్టుగా వారు నటిస్తున్నా, నిజానికి వారు క్రుశ్చేవ్ విధానాలనే కొనసాగిస్తున్నారని పేర్కొన్నది.

సోవియట్ నూతననాయకులను అల్బేనియా విమర్శించడానికిది ప్రథమం కాకపోయినా, ఇంతతీవ్రంగా విదించడానికి మాత్రం ఇదే ప్రథమం.

నౌకాదళాస్థావరంగా గోవా అభివృద్ధికి చర్యలు

న్యూఢిల్లీ, జనవరి 7: గోవాను నౌకాదళ స్థావరంగా అభివృద్ధి చేయడానికై పెక్కు చర్యలను గైకొనడం జరిగిందని తెలుస్తున్నది.

చిన్నతరహా నౌకల నిర్మాణానికి తగినట్టు మార్మగోవాలోని నౌకానిర్మాణ కేంద్రాన్ని విస్తృతం చేసేనిమిత్తం నిధులన్ని సేకరించారు. వర్తమాన సంవత్సరాంతంలోగానే అక్కడ రెండు నౌకానిర్మాణాలు పూర్తి కాగలదని తెలుస్తున్నది.

తిరుపతి, జనవరి 7: మైసూర్, ఢిల్లీని (నిరుటి విజేతలు) ఓడించి అఖిలభారత అంతర్విశ్వవిద్యాలయ స్త్రీల టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌ను సాధించింది. చంద్రిక, లలిత మైసూర్ తరఫున పోటీ చేశారు.

శ్రీమతి జి కేతాన్ ట్రాఫీ అందచేశారు.

అతిమూత్రరోగులందరికీ ఉచిత సలహా

మూత్రము ద్వారా చక్కెర వెళువరుచు "మెల్లిటస్" అతిమూత్రవ్యాధి. (Diabetes Mellitus) తక్కెరలేకుండ తరచుగా మూత్ర విసర్జన జరుగుచు "ఇన్‌సిపిడస్" అతి మూత్రవ్యాధి (Diabetes Insipidus) అనబడును. అమిత ఆకలి, దాహము, శరీరదంతా పోట్లు, బరువు తగ్గిపోవుట ఈ వ్యాధి యొక్క ముఖ్య చిహ్నములు. ఇవిగాక, చర్మవ్యాధులు, దురద, మూత్ర కోశము, కాలేయము బలహీనమగుట మున్నగునవి గూడ పొడగూపవచ్చును. వీటికి వెంటనే తగుచర్య తీసికొనకున్నచో దృష్టిమాంద్యము, నిద్రలేమి, కీళ్లవాతము, మానసిక శారీరక శ్రమలయందు అయిష్టత మున్నగువాటికి దారి రేయ వచ్చును. ఇటువంటి లక్షణములతో బాధపడుచున్న రోగులు, ఇన్‌జెక్షన్లు, కఠిన పథ్యములు, ఉపవాసములు లేకుండ తమ వ్యాధిని నివారణ చేసుకొనుటకు తగిన ఉచిత వైద్యసలహా వారకు మాకు వ్రాయవచ్చును. మీరిరోగ ముండే మాకు వ్రాయండి.

VENUS LABORATORIES (A.P.) P. O. BOX No. 587 CALCUTTA-1

ముసాయిదాకు కార్యవర్గం ఆమోదం: ఆర్థికరంగంలో వ్యవసాయం ప్రధానం

కాంగ్రెస్‌లో కార్మిక, కర్షక, యువజన సమీకరణకు ప్రత్యేక కృషి

దుర్గాపూర్, జనవరి 7:

కాంగ్రెస్ కార్యవర్గం నేటి ఉదయం దేశఆర్థిక పరిస్థితిపై ఒక తీర్మానాన్ని ఆమోదించింది. వ్యవసాయాభివృద్ధికి ఇందులో అధిక ప్రాధాన్యం ఇవ్వబడినట్లు తెలిసింది.

ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి ఈ తీర్మానంలోని ముఖ్యాంశాలను పత్రికలవారికి వివరిస్తూ వ్యవసాయానికి అత్యధికప్రాధాన్యం ఇవ్వాలని అంగీకరించబడిందన్నారు.

రైతులలో సన్నకారువారికి ప్రత్యేక సదుపాయాలు సమకూర్చుటం అవసరమనికూడా భావించబడిందనీ, వ్యవసాయపు పనుల నిమిత్తమూ, సాగుచేసే భూముల యాజమాన్యం పొందేందుకూ వారికి పరపతి సౌకర్యాలు కల్పించవలెననీ, ఇందుకు ప్రత్యేక బ్యాంకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలనికూడా ఆయనఅన్నారు.

కార్యవర్గం ఈ ఉదయం కాంగ్రెస్ కర్తవ్యాలమీద ఒక తీర్మానమూ, లాలా లజపతిరాయ్ శతజయంతి ఉత్సవ నిర్వహణపై మరో తీర్మానమూచేసింది.

కాంగ్రెస్ కర్తవ్యానికి సంబంధించిన తీర్మానంలో కార్మిక, కర్షక, యువజన సంఘాలను ఏర్పాటు చేయటంలో ప్రత్యేక కృషి అవసరమని పేర్కొనబడింది.

గ్రామీణ ప్రాంతంలో పరిశ్రమల అభివృద్ధి కూడా ప్రత్యేక ప్రాధాన్యమిచ్చి చర్చించబడిందని ప్రధాని చెప్పారు. ఆ ప్రాంతాలలో ఉద్యోగావకాశాలు పెంపొందటానికి ఈ పరిశ్రమలు అవసరం. అవి పెంపొందాలంటే విద్యుచ్ఛక్తి జాగా వ్యాప్తికి ఎక్కువ ప్రాధాన్యమిచ్చి, ధనం ఎక్కువ కేటాయించాలి అని ప్రధానిఅన్నారు.

సాగుబడిచేసేవ్యక్తి భూమి ఖామందు అయేటట్లు సహాయ పడాలనుకొంటే మరి సహకార సాగుబడిని విరుత్సాహ పరిచినట్లు కాదా అని అడుగగా అందులో పరస్పర వైరుధ్యం ఏమీలేదని ప్రధాని అన్నారు.

వివిధ రాష్ట్రాలలో భూసంస్కరణలకు సంబంధించిన శాసనాలు ఎంతవరకు అమలు జరిగినవో, అవి చాలునో, చాలవో పరిశీలించేందుకు చాలా ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలు ఉపసంఘాలను నియమించినట్లు తెలిసింది. ఈవిధంగా చేయవలసిందని కాంగ్రెస్ అధ్యక్షుడు భువనేశ్వర్ కాంగ్రెస్‌లో కోరివున్నారు.

"అర్థికాభివృద్ధిద్వారా ప్రజలకు అవసరాలు, నివాససౌకర్యాలుకల్పించేవిషయంలో విద్యుక్త ధర్మాన్ని ప్రభుత్వాలు నెరవేర్చడంవలెనే, వివిధ ప్రదేశ్, జిల్లాకాంగ్రెస్ కమిటీలకు, జాతీయ పునర్నిర్మాణమనేది ప్రధాన కర్తవ్యంగా కాంగ్రెస్ భావిస్తున్నది" అని కాంగ్రెస్‌వాదుల కర్తవ్యం అనే తీర్మానంలో ఉద్ఘాటించడం జరిగింది.

ఆ తీర్మానం ఇంకా ఇలా పేర్కొంది

(5 వ పేజీ చూడుడు)

కాంగ్రెస్ విషయ నిర్ణయ సంఘంసభ ప్రారంభం

దుర్గాపూర్, జనవరి 7: 69 వ కాంగ్రెస్ మహాసభ తాలూకు విషయ నిర్ణయ సంఘం సమావేశం నేటి మధ్యాహ్నం మూడింటికి ప్రారంభమైంది.

ఇప్పుడు ఈ సంఘం కార్యవర్గం జాతీయ, అంతర్జాతీయ విధానాలనుగూర్చి ఆమోదించివున్న తీర్మానాలను చర్చిస్తున్నది.

ఈ సమావేశం మూడు రోజులపాటు జరుగుతుంది. నేడు ఇది వందేమాతరం గీతంలో ప్రారంభమైంది.

విషయనిర్ణయ సంఘం సమావేశం జరగడానికి ప్రత్యేకం పెద్దపందిరి వేశారు. ఇందులో దాదాపు 10 వేలమంది కూర్చోవచ్చు. ఇందులో ఈ సమావేశం ఆరంభమైంది.

వేదికను మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ పటాలతో అలంకరించారు. కైతు కటుంబాలు పనిచేస్తున్నట్లు వున్న చిత్రాలతోకూడా వేదిక అలంకరించబడింది.

రాజగోపాలన్ స్థానానికి ఎన్నిక కార్యక్రమం

దుర్గాపూర్, జనవరి 7: శ్రీ డి. రాజగోపాలన్ మృతివల్ల కాంగ్రెస్ కార్యవర్గంలో ఏర్పడిన ఖాళీస్థానానికి సభ్యుడిని ఎ. సి. సి. సభ్యులు ఎన్నుకొనేనిమిత్తం ఎన్నిక కార్యక్రమాన్ని నేడక్కడ చేపట్టారు.

ఈ నెల 8 వ తేదీ సాయంత్రం 7గంటలవరకు నామినేషన్ పత్రాలను దాఖలు చేయవచ్చు. నామినేషన్ పత్రాల పరిశీలన, ఉపసంహరణ 3వ తేదీన జరుగుతాయి. అవసరమైతే పోలింగ్ 10వ తేదీన జరుగుతుంది. 10 గంటలనుండి 1 గంటలోగా జరుగుతుంది.

లజపతిరాయ్ శతజయంతి

లాలా లజపతిరాయ్ శతజయంతిని గురించి విషయనిర్ణయసభముందు ఈ క్రింది తీర్మానం చర్చకు వస్తున్నది.

"మన మహా నాయకులలో ఒకరైన లాలా లజపతిరాయ్ శతజయంతి ఉత్సవాలు ఈ సంవత్సరంలో జరుగనున్నవి. ఈఉత్సవాలను పెద్ద ఎత్తున జరపడానికి ఏర్పాట్లు జరుపబడుతున్నందుకు కార్యవర్గం సంతోషిస్తున్నది.

టిబెట్‌పై చైనా 'మిగ్' ల సంచారం

న్యూఢిల్లీ, జనవరి 7: ఇక్కడికి చేరుతున్న వార్తలమీద చైనా మిగ్-21 జెట్ విమానాలు టిబెట్‌లో సంచారాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ సంచారం భారత సరిహద్దులు సమీపంలో జరుగుతున్నట్లు ఈ వార్తలవల్ల తెలుస్తున్నదిగాని, ఇది అంత స్పష్టంగా వుండటం లేదు.

ఈ ప్రాంతంలో చైనా ప్రయోగవిన్యాసాలు జరుపుతూవుండవచ్చునని ఇక్కడ భావించబడుతున్నది.

బ్రిటన్‌లో ధరల పెరుగుదల ప్రభుత్వ పరిశీలన

లండన్, జనవరి 7: బ్రిటన్‌లో వస్తువుల ధరలు ఊరికే పెరిగిపోతున్నాయి, అందువల్ల వేతనాలను అదుపులోపెట్టడంకోసం, ఎగుమతి ఖర్చులను తగ్గించివుంచడంకోసం ప్రభుత్వం చేసుకున్న పథకాలన్నీ తల్లక్రిందుకాగల ప్రమాదంఏర్పడుతున్నది. ప్రభుత్వం ఇప్పుడు ఈ విషయం అవసరపరిశీలనం కొనసాగిస్తున్నది.

ఈ ధరలు హఠాత్తుగా పెరగడం మొదలుపెట్టాయి. ముఖ్యంగా ఆహారపదార్థాల ధరలు, పాదరక్షలధరలు అధికంగా పెరిగాయి.

ఇందూలాల్ యాగ్నిక్ నిరాహారదీక్ష విరమణ

అహమ్మదాబాద్, జన 7: గత 13 రోజులుగా సాగిస్తున్న నిరాహారదీక్షను పార్లమెంటు సభ్యుడైన శ్రీ ఇందూలాల్ యాగ్నిక్ నిన్న ఇక్కడ విరమించారు. ఆహార పరిస్థితి మెరుగుదలకై ఆయన ఈ దీక్ష ప్రారంభించారు.

విశాఖనుండి భీమునిపట్నందాకా బీచ్ రోడ్డు

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, జనవరి 7:

విశాఖపట్నంనుండి భీమునిపట్నంవరకు సముద్రతీరంవెంబడి రోడ్డు నిర్మాణానికి సహాయపడుతామని కేంద్ర రవాణా మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ చెప్పారు.

భీమునిపట్నం రేవు ప్రాముఖ్యతను పెంచుటూ, దానిని సముద్రము కోసివేస్తున్నదని, సముద్రపు కోతను అరికట్టి రేవును అభివృద్ధి పరచేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వము కేంద్రప్రభుత్వాన్ని అర్థిస్తే సహాయము లభ్యమవుతుందని శ్రీ రాజ్‌బహదూర్ అన్నారు.

శ్రీ రాజ్‌బహదూర్ కేంద్రరవాణా, టూరిజమ్ శాఖలమంత్రి.

ఇక్కడ విలాసయాత్ర వసతులను అభివృద్ధి పరచేందుకు గల సదుపాయాలను శ్రీ రాజ్‌బహదూర్ పరిశీలించారు. భీమునిపట్నంలోను, విశాఖపట్నంలోను టూరిస్టు బంగళాలు నిర్మించేందుకు విశాఖపట్నము, పరిసరి ప్రాంతాలు చాలా తగివున్నవని ఆయన అన్నారు. దేశంలో రెండురకాల విలాసయాత్రలను అభివృద్ధి పరచాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నదన్నారు. విలాస యాత్రాభివృద్ధి విషయంలో కలెక్టరు శ్రీ అబిడ్‌హుస్సేన్ మంచి ఊహాపోహలతో వ్యవహరిస్తున్నారని కేంద్ర మంత్రి ప్రశంసించారు.

విశాఖరేవులో రు 5 కోట్ల ఖర్చులో కొనసాగుతున్న అభివృద్ధిపనులను శ్రీ రాజ్‌బహదూర్ తనిఖీచేశారు.



సమితినుంచి నిష్క్రమణ

ఇండోనీషియా నిర్ణయానికి పెకింగ్ ప్రోద్బలం కారణం

సమితికార్యాలయం (న్యూయార్క్), జనవరి 7:

పెకింగ్‌తో గట్టిగా ఆలోచించి చేసిన ప్రయత్నంతోనే ఇండోనీషియా, సమితినుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నదని, జకార్తా, తదితర రాజధాని నగరాలనుంచివస్తున్న వార్తలను బట్టి సమితి రాజనీతిజ్ఞులు నిర్ధారణచేశారు.

ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించటం చాలా కష్టమనికూడా పరిశీలకులు చెబుతున్నారు. జకార్తాలోని సోవియట్ రాయబారి, యూ నిర్ణయంపట్ల నిరసనతెలిపి, ఇండోనీషియాను ఆ ప్రయత్నంనుంచి నిరమించవేయాలనే ఉద్దేశ్యంతో ఇండోనీషియా విదేశాంగ కార్యాలయాన్ని దర్శించినట్లు, యిక ఇండోనీషియా నిర్ణయాన్ని సమర్థించటానికి అక్కడి చైనా రాయబారి రెండుసార్లు విదేశాంగశాఖకు వెళ్లినట్లు తెలుస్తున్నది.

ఇదిలా ఉండగా శాంతిరక్షణ ఖర్చులకు సంబంధించిన సమితి ఆర్థిక రాజకీయ ఉపసంఘంలోని ఆఫ్రోఏషియన్‌సభ్యులు 12 మంది సమితిలోని ఇండోనీషియా రాయబారి శ్రీ పాలార్‌సు కలుసుకొని, యూ నిర్ణయాన్ని పునఃపరిశీలించేటట్లు ఇండోనీషియా ప్రభుత్వాన్ని అర్థించవలసినదిగా విజ్ఞప్తిచేశారు.

2 వ అఖరు వారం
సెలెక్ట్ (మద్రాసు)లో
జనవరి 13 బుధవారం వరకు
ప్రదర్శింపబడును
రోజూ॥2-45,సా॥6-15,రా॥9-45
పృథ్వీరాజ్, జయమాలా కాపీలూ
నటించిన
హరిశ్చంద్ర తారామతి
(హిందీ)
సంగీతం: లక్ష్మీకాంత్ - ప్యారీలాల్
డైలాగ్: లత, రఫీ & హేమంత్.
ఆదివారం 10-1-65 ఉ॥ 10 గం॥కు
పతి గౌరవమే సతికానందం
నటీనటులు: (తెలుగు)
సొకార్ జానకి, చలం, ఎస్. వి. రంగారావు.

స్మాల్ కాజెస్ కోర్టు, మద్రాసు

Suit No. 4400 of 1964

వాది: మెర్స్ ఎలెక్ట్రికో, అపోలో స్ట్రీట్, ఎస్. బి. మెహతా.

ప్రతివాది: నింతలిపాటి కుమారి సత్యవతి, మెస్సర్స్. ప్రసాద్ పిక్చర్ ప్యాలెస్ (వర్క్ షాప్, వి. గో. జిల్లా) యజమానులు.

ఎలెక్ట్రికల్ సామానులు సప్లయి చేసిన హుండీ లాలూకు మొత్తము రు. 451.47 రాబట్టుకొనుటకు దాఖలుచేయబడి. పైదావా 16-1-65 తేదిన ఉ॥ 11 గం॥కు నాలుగవ కోర్టులో విచారణకు వాయిదా వేయబడినది.

జి. వి. సుబ్రహ్మణ్యఅయ్యర్,
వాదిలరపు అడ్వకేటు.

తాడిపత్రి మునిసిపాలిటీ

టెండరు నోటీసు

తాడిపత్రి బస్సుస్టాండులో నూతనముగా నిర్మింపబడిన నాలుగు బిల్డింగులు 1-2-65 నుండి మూడు సంవత్సరముల కాలము అద్దెకిచ్చుటకుగాను మున్సిపలు ఆఫీసు ఆవరణములో 20-1-65 తేది బుధవారము వుదయము 9-30 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును. వేలపు షరతులకు లోబడి పాటలో పాల్గొనవలెను. సదరు షరతులప్రతిని మున్సిపలు ఆఫీసునుండి పొందవచ్చును.

పి. వి. రమణయ్య,
కమిషనరు & స్పెషల్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

ఆపరేషన్ సర్కిల్, అనంతపూరు

టెండరు నోటీసు

ఈ క్రింది వివరములు వచ్చులు చేయుటకు వేర్వేరుగా సీలుచేసిన టెండర్లు 23-1-1965 తేది మధ్యాహ్నం 3 గంటల వరకు అంగీకరించబడును. టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 3-30 గం॥లకు బాజాప్తా టెండరుదార్లు లేక వారి అనుమతి పొందిన ప్రతినిధుల ఎదుట తెరువబడును.

తిరిగిరము పేరు	పరిమాణము
1. జి.ఐ.పైప్ 3/4"(20మిమి) దయా	20 కి. మీ.
2. జి.ఐ.పైప్ 1"(25మిమి) దయా	15 కి. మీ.
3. జి.ఐ.పైప్ 2 1/2"(65మిమి) దయా	5 కి. మీ.
4. జి.ఐ.పైప్ (50మిమి)	5 కి. మీ.
5. గాల్వనైజ్‌డ్ మైల్డ్‌స్టీల్ బార్బెడ్ వైర్ నెం. 12 ఎస్. డబ్ల్యు. జి.	20 ఎం. టి.
6. 19/064 స్టాండర్డు కాపర్ కండక్టర్	2 ఎం. టి.
7. టిన్డ్ కాపర్ ఎక్స్‌ట్రిక్ (ఎ) 1"×1/8" సైజు	1 ఎం. టి.
(బి) 1 1/4"×1/8" సైజు	1 ఎం.టి,
8. టిన్డ్ కాపర్‌వ్యూజ్ వైర్లు వివిధ సైజులలో	1 ఎం. టి.
9. వివిధ సైజులలో పారలల్ గ్రూవ్‌క్లాంప్స్	10,000నెంబర్లు
10. వివిధ సైజులలో బై మెటాలిక్ క్లాంప్స్	10,000నెంబర్లు
11. స్ట్రీట్‌లైట్ పిక్చర్స్	2,000 ,,
12. 2 నెం. 20 వాట్స్ ట్యూబులకు సరిపడగల ఫ్లోరసెంట్ స్ట్రీట్‌లైట్‌ఫిట్టింగులు	400 ,,
13. 2 నెం. 40 వాట్స్ ట్యూబులకు సరిపడగల ఫ్లోరసెంట్ స్ట్రీట్ లైట్‌ఫిట్టింగులు	200 ,,
14. 1000 వాట్స్‌లాంపులకు సరిపడగల ఫ్లడ్‌లైట్‌ఫిట్టింగులు	100 ,,
15. 80/125 వాట్ ఎం. వి. లాంపులకు సరిపడగల ఎం. వి. లాంప్ ఫిట్టింగులు	400 ,,

అర్హుల్లు యిమ్పుటకు ముందుగా కావలసిన పరిమాణమును హెచ్చించుటకును లేక తగ్గించుటకును, లేక ఎట్టి కారణములు తెలుపకయే అన్ని లేక ఏ టెండరునైనను నిరాకరించుటకును ఈ క్రింది సంతకపుదారునికి అధికారము గలదు.

పై వనులకు సంబంధించిన స్పెసిఫికేషనులు మరియు టెండరుఫారములకు ఒక్కొక్క దానికి వేర్వేరుగా రు. 5-10 (సెల్యుటాక్స్‌తో చేర్చి) అను మనిఆర్డరుద్వారాగాని లేక గడువుగాని చెల్లించి సదరుఆఫీసు మ దరఖాస్తుకు జతచేసి పంపి పొందవచ్చును. స్పెసిఫికేషనులు కావలసిన అయితము పేరును మని ఆర్డరు కూపనుపై వ్రాయవలెను. ఈ రుసుము ఏ॥ అకౌంటెంట్, ఎక్స్‌టెండిచర్ అపరేషన్ సర్కిల్, అనంతపూరూరికి చెల్లించవలెను. (జి. పి. నాయుడు),

ఫోన్: 19 (గ్రామ్): RAYALENGER అనంతపూరు.

సూపరింటెండింగు ఇంజనీరు, ఆపరేషన్‌సర్కిల్.

మరణము

నాభార్య వెంకటసుబ్బమ్మ వయస్సు 52 సం॥ ఆమె 28-12-64 తేది స్వర్గస్థురాలయినది. ఈమెకు నలుగురు కుమారులు, నలుగురుకుమార్తెలు. ఆమెఆత్మకుభగవంతుడు శాంతినొసంగగాక యని ప్రార్థించుచున్నాను. 11-1-65 పెద్దఖర్మ జరుపబడును. దరిమడుగు మల్లయ్య(పోస్టుమాస్టర్,కుల్కూరు)

అమ్మకము

మద్రాసులో ముఖ్యమైన, సమ్మర్థమైన ప్రదేశములో ధాన్యము, కాయగూరలు, చేపలు, మాంసము విక్రయించబడుచున్న బహు యికరం స్థలంగల పెద్ద మార్కెటు అమ్మబడును. వివరాలకు బాక్స్‌నెం. 87(1), C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1 కి వ్రాయగోరదమైనది.

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: స్టీల్ (క్రిట్ హౌస్, 4 వ ఫ్లోర్, దిన్‌షాహా రోడ్, బొంబాయి-1.
మద్రాసు (పోర్టు ఫ్లయర్
m. v. 'అండమాన్స్'
పైనాన్ పోర్టు ఫ్లయర్‌కు 9-1-1965. తేదీన బయలుదేరును. నౌక ఎక్కు ఏర్పాట్లు సా॥ 5గం॥లకు పెస్సెంజ్ 4 యందు ప్రారంభమగును. రాత్రి 8 గంటలకు నౌక లేవు వదలును. ఇతర వివరాలకు వ్రాయండి.
ఏజంట్లు:
జే.పి.వి. షేక్ మహమ్మద్ రౌదర్ & కో
41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్: 22761 తంతి: "SHIPINDIA"

చింతకొమ్మదిన్నె పంచాయతీ

టెండరు నోటీసు

చింతకొమ్మదిన్నె పంచాయతి యేరియాలో యీ క్రింద చూపిన పనులకు సీల్డు టెండర్లు సర్పంచ్‌గారిచే పిలువబడుచున్నవి. టెండర్లు 20-1-65 తేది సా॥ 5-00 గంటల లోపల యీ దిగువ సంతకము చేసిన వారి పేర వంపవలెయును. ధరావత్తు సొమ్ము కట్టని టెండర్లు నిరాకరింపబడును. ఇతర వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	ధరావత్తు
		రు.	రు.
1.	చింతకొమ్మదిన్నె గ్రామంలో బావి రిపేరు	1550	80
2.	చింతకొమ్మదిన్నె గ్రామంలో బందిరి దొడ్డి రిపేరు	820	40

(సం) సి. మల్లారెడ్డి,
సర్పంచ్.
చింతకొమ్మదిన్నె గ్రామపంచాయతి
కడప తాలూకా (జిల్లా) 1-1-65.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంటు (బిల్డింగ్స్ బ్రాంచి)

చిట్ టెండరు నోటీసు (లంప్సమ్ కాంట్రాక్టు)

ఈ క్రింది పనులకు సీలువేసిన టెండర్లు చీఫ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి., బిల్డింగ్స్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారిచే ఎర్రమంజిల్, పంజగుట్ట, హైదరాబాదులో గల వారి కార్యాలయములో 23-1-1965 తేది మధ్యాహ్నం 3-30 గంటలవరకు అందుకొనబడి అదేరోజు సాయంత్రము 4 గంటలకు తెరువబడును.

వ. నెం.	పని పేరు	ఎర్నెస్టుమనీ డిపాజిటు	టెండరు షెడ్యూలు లభించు స్థలము
			ఆఫీస్ ఆఫ్ ది చీఫ్ ఇంజనీర్ పి. డబ్ల్యు. డి., బిల్డింగ్స్, హైదరాబాదు
1.	తూర్పుగోదావరిజిల్లా, తాడేపల్లిగూడెం వద్ద ధాన్యపు గిడ్డంగి నిర్మించుట	రు. 53,200/-	
2.	తూర్పుగోదావరిజిల్లా, రాజమండ్రివద్ద ధాన్యపు గిడ్డంగి నిర్మించుట	53,200/-	—డిటో—
3.	కృష్ణాజిల్లా, విజయవాడవద్ద ధాన్యపు గిడ్డంగి నిర్మించుట	53,200/-	—డిటో—
4.	కృష్ణాజిల్లా, గుడివాడవద్ద ధాన్యపు గిడ్డంగి నిర్మించుట	53,200/-	—డిటో—
5.	కర్నూలుజిల్లా, నంద్యాలవద్ద ధాన్యపు గిడ్డంగి నిర్మించుట	1,06,400/-	—డిటో—
6.	నిజామాబాదుజిల్లా, నిజామాబాదువద్ద ధాన్యపు గిడ్డంగి నిర్మించుట	53,200/-	—డిటో—
7.	నిజామాబాదుజిల్లా, బోధన్ వద్ద ధాన్యపు గిడ్డంగి నిర్మించుట	53,200/-	—డిటో—
8.	చిత్తూరుజిల్లా, చేగేగుంటవద్ద ధాన్యపు గిడ్డంగి నిర్మించుట	53,200/-	—డిటో—
9.	వెల్లూరుజిల్లా, వెల్లూరు (కొడవలూరు)వద్ద ధాన్యపుగిడ్డంగినిర్మించుట	42,600/-	—డిటో—
10.	కృష్ణాజిల్లా, మచిలీపట్నం వద్ద ధాన్యపు గిడ్డంగి నిర్మించుట	32,000/-	—డిటో—
11.	గుంటూరుజిల్లా తెనాలివద్ద ధాన్యపు గిడ్డంగి నిర్మించుట	42,600/-	—డిటో—
12.	మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్ నగర్‌వద్ద ధాన్యపుగిడ్డంగి నిర్మించుట	53,200/-	—డిటో—
13.	మెదక్‌జిల్లా సంగారెడ్డివద్ద ధాన్యపు గిడ్డంగి నిర్మించుట	42,600/-	—డిటో—
14.	నల్గొండజిల్లా, సూర్యాపేటవద్ద ధాన్యపు గిడ్డంగి నిర్మించుట	21,300/-	—డిటో—

ప్రతివనికి అగ్రిమెంట్ సంతకముల తేదినుండి నాలుగు (4) నెలలలోగా పూర్తిచేయవలెను. టెండరు షరతులు, నిర్ణీత ఫారములు, షెడ్యూళ్ళు, ప్లానులు కావలసినవారు పెట్టు ఒకటికి రు. 10-20 లు (సేల్సుటాక్సుతోచేర్చి) (అరిగి చెల్లించబడదు) నగదుగానిని లేక క్రాస్‌చేయబడని పోస్టల్ ఆర్డరుద్వారాగాని చీఫ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. బిల్డింగ్స్ వారికి చెల్లించి (వాటిమీంలకమైన అభ్యర్థన దాఖలుచేసి ఆఫీస్ ఆఫ్ ది చీఫ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి., బిల్డింగ్స్) ఎ. పి., హైదరాబాదు వారి కార్యాలయమునుండి ఆఫీసు పనిరోజులలో, పనివేళలలో 10-1-1965 తేదినుండి 22-1-1965 తేదిలోగా పొందవచ్చును.

టెండరు షెడ్యూళ్ళు, ప్లానులు, ఫారములు వగైరాలను, ఆర్థికపరిస్థితి, భవననిర్మాణములలో వెనుకటి అనుభవములగల కంట్రాక్టర్లకు మాత్రమే అందుకు బుజువుగా ఈ శాఖకు చెందిన మేపరిం టెండింగ్ ఇంజనీర్లచే సంతకము చేయబడిన తగు డాకుమెంట్లను దాఖలు చేసిన వారికిమాత్రమే జారీచేయబడును. సుస్థిరమైన షరతుల విషయములో యీ నిబంధన యుండదు.

టెండరు చేయదలచిన కంట్రాక్టర్లు పై నిబంధనను తప్పక గమనించవలయునని కోరబడుచున్నారు.

(సం) పి. కృష్ణారెడ్డి,
చీఫ్ ఇంజనీరు (పి. డబ్ల్యు. డి.), బిల్డింగ్స్.

మదరాసు వార్తలు

ట్రాన్స్‌పోర్టు కమిషనర్

మద్రాస్, జనవరి 6: రెవిన్యూబోర్డు వార్షిక సభ్యుడు శ్రీ ఇ. పి. రోయ్‌ను ట్రాన్స్‌పోర్టు కమిషనరుగా నియమించారు.

కొలంబోకు బోటుసర్వీసు

మద్రాస్, జన 6: సింహళానికి దనుష్కోటి నుంచి బోటుసర్వీసును నిర్మించనున్నట్టు రైల్వేబోర్డు సభ్యుడు శ్రీ, కృపాలానీగారు నిన్న వాణిజ్యమండలం ప్రతినిధులకు ఇచ్చిన టూర్యాటికారన్‌నుండి సింహళానికి ఫెర్రీసర్వీసు వుండగలదని ఈ సర్వీసు వుండగలదనీ ఈ సర్వీసును పిఎంగో కార్పొరేషన్‌వారు నడుపుతారనీ తెలియజేశారు.

తుఫాన్ బాధితుల నిధికి విరాళాలు

మద్రాస్, జన 6: జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ కాన్సుల్ జనరల్ వేడు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్‌ను కలుసుకొని దనుష్కోటి తుఫాన్ బాధితుల సహాయ నిధికి రు 18 వేలు విరాళము అందజేశారు. మెట్రోపోలిటన్ కెమికల్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఉద్యోగులు రు 1060 లు, ఉత్తర ఆర్కాట్‌జిల్లా వివాహకారమిల్సు రు 1000 లు ఇచ్చారు. మద్రాస్ట్రిప్లికేన్ వారాడి సంఘం రు 5000 విలువగల వెయ్యి దుప్పట్లను దానముగా ఇచ్చారు. ధారంగిరర కెమికల్సు (బొంబాయి) రు5000, ఉత్తర ఆర్కాటు కూలీల సర్కులర్ సంఘం రు 2001 లు విరాళమిచ్చారు.

దేవగిరివద్ద దుక్కి ఇనుము ఫ్యాక్టరీ

బళ్లారి, జనవరి 7: సాందూరు జిల్లా దేవగిరిలో వచ్చే ఏప్రిల్‌మాసంలో దుక్కి ఇనుము కర్మాగారం నెలకొల్పబడుతుంది.

ఈ కర్మాగారం ప్రైవేటు రంగంలో స్థాపించబడుతుంది. ఇదిగాక ఫెరో మ్యాంగనీసు కర్మాగారము 1966 లో నెలకొల్పబడుతుంది.

మొన్న దేవగిరిలో ప్రైవేటు రంగం తాలూకు ఒక కంపెనీ ప్రతినిధి పై విషయాలను వెల్లడిస్తూ యింకా ఇలా చెప్పారు: "ఈ రెండు ఫ్యాక్టరీల స్థాపనకు అవసరమైన అటవీ నవు పెట్టుబడి రు 2 కోట్లు సేకరించబడినది. కొంతకాలము జరిగిన తరువాత, దేవగిరిదగ్గర ఉక్కు ఫ్యాక్టరీని కూడా నెలకొల్పాలని కంపెనీ తలంపు. అయితే, బళ్లారి హోస్పేట ప్రాంతంలోని తోర్నగల్లు దగ్గర ప్రభుత్వరంగంలో ఉక్కుఫ్యాక్టరీ నెలకొల్పబడినతరువాత యీ ఫ్యాక్టరీ స్థాపన జరుగుతుంది.

క్రీడారంగం

కేరళ క్రికెట్ జట్టుపై ఆంధ్రకు ఇన్నింగ్స్ విజయం

అనంతపురం, జనవరి 6: నేడిక్కడ సంజీవరెడ్డి స్టేడియంలో రంజీ ట్రాఫీ జాతీయ క్రికెట్ దక్షిణ మండలం పోటీలో ఆంధ్ర, కేరళను ఇన్నింగ్స్ 148 పరుగుల తేడాతో ఓడించింది.

పోటీ మూడవ రోజున (నవరిరోజున) ఆట కాలిని యింకా నాలుగున్నర గంటలు వున్నదనగానే పలితం తేలిపోయింది.

స్కోరు సంగ్రహ స్వరూపమిది:

కేరళ: మొదటి ఇన్నింగ్స్ 75

ఆంధ్ర: మొదటి ఇన్నింగ్స్ 380

కేరళ: రెండవ ఇన్నింగ్స్ 127

[ఫిబ్రవరి 28: రాజ్యసభ సభ్యుడు రెండు టికెట్లు, భావన్న నాలుగు టికెట్లు, పద్మనాభన్ 3 టికెట్లు నన్నపరిచారు]

దక్షిణాఫ్రికా, ఇంగ్లండు పోటీ "డ్రా"

కలకత్తా, జనవరి 6: దక్షిణాఫ్రికా-ఇంగ్లండు 3 వ టెస్టు క్రికెట్ పోటీ చేడిక్కడ "డ్రా" అయినది. 5 రోజులు సాగిన ఆట స్కోరు:

దక్షిణాఫ్రికా: 7 వికెట్లకు 'డిక్లేర్' చెయ్యగా 501: 346

ఇంగ్లండు: 442, ఎట్టి నష్టం లేకుండా 15.

రైల్వే కోడూరులో బాడ్మింటన్ పోటీలు

రైల్వే కోడూరు, జనవరి 5: రైల్వే కోడూరులో జి. డి. ఎల్. బాడ్‌మింటన్ టోర్నమెంట్సు యంగ్ యూనియన్ క్రికెటు అసోసియేషన్ క్లబ్బునందు డాక్టర్ జి. డి. లింగిస్టన్ ఇటీవల నిర్వహించారు. పోటీలలో 19 డబుల్స్ టీములు, 7 సింగిల్సు టీములు పాల్గొనినవి. పందెములు 3వ తేది సాయంత్రమునకు ముగిసినవి.

గెలుపొందినవారు: డబుల్స్: పి. కృష్ణారెడ్డి, పి, లక్ష్మీనారాయణ రాజు (జిల్లాపరిషత్ హైయర్ సెకండరీస్కూలు, కోడూరు).

సింగిల్సు: పి. గోపాల్‌రాజు, ఎమ్. ఈశ్వర రెడ్డి, ఎమ్. వెంకటరెడ్డి, ఎం. వెంకటసుబ్బరాజు, టి. శంకరయ్య.

తాడికొండలో ఆటల పోటీలు

గుంటూరు, పెదకాకాని, విజయవాడ జట్లు గెలుపు

తాడికొండ, జనవరి 5: గ్రామ యువజనులు రెండవసారిగా ఆటల పోటీలు యీనెల 1 వ తేదీ నుంచి 4 వ తేదీ వరకు యిచ్చట జరిపినారు. సెంట్రల్ ఎక్సయిజ్ డివ్యూటీ సూపరింటెండెంట్ శ్రీ డి. యస్. వర్మగారు ఆటలపోటీలను ప్రారంభించారు. బహుమతి ప్రధానోత్సవసభకు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కొత్తపల్లి వెంకటసుబ్బయ్య అధ్యక్షతవహించి, బహుమతి ప్రదానంచేశారు. శ్రీ వెల్లంకి వెంకటేశ్వర్లు ప్రధాన పర్యవేక్షకులుగా వీటినీ నిర్వహించారు.

గెలుపొందినవారు:

చెడుగుడు- ఆర్. టి. సి. గుంటూరు కెప్టెన్ శ్రీ శ్రీనివాసరావు.

ఛాంపియన్‌షిప్: శ్రీ బత్రా వాగేశ్వరరావు ఆర్. సి. గుంటూరు. బ్యాడ్‌మింటన్ సింగిల్స్-ఉమా(వండ్స్-పెదకాకాని కెప్టెన్ శ్రీ ఆబ్రహాం డబుల్స్-పిళ్లా పార్థసారథి సత్యనారాయణ చాంపియన్‌షిప్: శ్రీ ఆబ్రహాం పెదకాకాని వాలీబాల్ పిక్చర్స్-కొప్పిపెట్టి కనకయ్య మెమోరియల్ క్లబ్-విజయవాడ డబుల్స్ కొప్పిపెట్టి కనకయ్య మెమోరియల్ క్లబ్ విజయవాడ ఛాంపియన్‌షిప్- శ్రీ శ్రీఅన్వార్-కె. కె. యం. క్లబ్-విజయవాడ.

చెడుగుడులో ప్రత్యేక ప్రతిభను చూపించిన

వార్తా పత్రికలకు అడ్వర్టయిజ్‌మెంట్లు

ప్రభుత్వానికి విజ్ఞప్తి

విజయవాడ, డిశంబరు 31: వెయ్యి, అంతకు మించిన సర్క్యులేషన్‌గల వార్తాపత్రికలన్నిటికి ప్రభుత్వం తన అడ్వర్టయిజ్‌మెంట్లు యివ్వాలని కోరుతూ-సర్కిలు గోదావరి జిల్లానుండి పెంపనేడ వార్తాపత్రికల, ఎడిటర్ పత్రికల సంపాదకుల, ప్రచురణకర్తల సమావేశం తీర్మానించింది.

గత ఆదివారం ఇక్కడ జరిగిన యీ సమావేశానికి శ్రీ డి. విష్ణునారాయణమూర్తి అధ్యక్షత వహించారు.

చిన్న వార్తాపత్రికలకు మరింత ఉదారంగా నూప్ పిఠ్ కోటాలు యివ్వాలని, అడ్వర్టయిజ్‌మెంట్ల విషయములో స్థానిక సంస్థలు స్థానికమైన పత్రికలను ప్రోత్సహించాలని, వార్తాపత్రికల బాకీలాలను సవరిస్తే కోర్టుధంకు అండబేగు వలసివచ్చిన పై కోర్టు రిజిస్ట్రారీకు కోరుతూను తీర్మానములు ఆమోదించడమైనది.

డిప్లొమా పరీక్ష ఫలితాలు

వాల్తేరు, జన 7: 1964 డిశంబరులో ఆంధ్రవిశ్వవిద్యాలయంవారు జరిపిన ఆప్షనులలో డిప్లొమా పరీక్షలో క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

పార్టు I

(నూతన నిబంధనలు)

1802 35 మరియు 38.

1836 నంబరుగల అభ్యర్థి ఫలితము తరువాత ప్రకటించబడును.

పార్టు II

1803 39 40 41 మరియు 42.

పాత నిబంధనలు

1843 44 మరియు 45.

శ్రీ కొప్పరావూరు మోహన్‌రావుకు సాన్నెకల్లు యువజనసంఘం ఒక మెడల్‌ను బహూకరించారు.

గుత్తిలో టెన్నిస్ పోటీలు

హఫీజుల్లా గెలుపు

గుత్తి, జనవరి 5: గుత్తిలో టెన్నిస్ టోర్నమెంటు పెద్దపెట్టున జరుగుట యిదే నాల్గవ సంవత్సరం. బహుళార్థసాధక పాఠశాల ప్రధానోపాధ్యాయుడైన శ్రీ సి. టి. సిల్‌గారి అధ్వర్యమున ఏర్పడిన సంఘం యీ టెన్నిస్ టోర్నమెంటును వారం రోజులు సమర్థనీయంగా సాగించింది. కడప, ఆదోని, అనంతపురం, మదనపల్లె, గుంతకల్లునుంచి వచ్చినఆటగాండ్రు పాల్గొన్నారు. డబుల్సులో 20 జట్లు, సింగిల్సులో 27 మంది పాల్గొన్నారు.

పోటీల ఫలితాలు:

సింగిల్సు: శ్రీ హఫీజుల్లా (రెవెన్యూక్లబ్ కడప) 7-5, 6-3 గేములతో శ్రీ సోమయాజులును (రైల్వే ఇన్స్టిట్యూట్, గుంతకల్లు) ఓడించారు.

డబుల్సు: శ్రీ విలియంగేరి, శ్రీ హఫీజుల్లా (రెవెన్యూక్లబ్, కడప) 9-7, 6-4 గేములతో శ్రీ జలీల్. శ్రీ వెంకటరమణ నాయుడును ఓడించారు. ఈ సంవత్సరము కూడాను కడప రెవెన్యూక్లబ్జట్టు సత్యనాథం రోలింగ్ ట్రాఫీలు రెంటిని సంపాదించారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు; ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

శనివారం, జనవరి 9

హైదరాబాద్ - ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం 6-45 (విజయవాడనుండి రిలే) 7-15 సంకీర్తనం 7-30 పి. కుప్పస్వామి వయొలిన్ 7-45 భావ్యాలి, నాట్ 8-15 విజయవాడ వార్తలు.

మ. 11-45 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-15 బి వార్తలు 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 రేడియోకళాశాల 1-30 స్వరవల్లరి 2-00 సుగంధసంగీత 2-20 భజన్ బహార్ 3-00కన్నడ శ్రోతలకు 3-15 మరాఠీ శ్రోతలకు 3-30 బాలానందం.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 బి వార్తలు 7-15 బి వార్తలు 7-30 చిత్రసీమ 7-45 పర్మిషన్ నాటిక 8-00 బి వార్తలు 8-20 ప్రసంగం (ఉర్దూ) 11-05 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(265.5 మీటర్లు)

కడప

(265.5 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రా. 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎ వార్తలు 7-45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

8-00 ఎ వార్తలు 9-00 ప్రసారసమాప్తి.

(42.02 మీటర్లు)

మ. 11-45 ఎస్. రాజశబ్దమ్ 12-30 ఎ వార్తలు 2-01 ఎస్. రాజశబ్దమ్ 2-10 లుమ్మెదా సంగీత రూపకం 2-30 ఎస్. బాలాసుందర్: వీణ 3-30 ఎ వార్తలు.

(60.12 మీటర్లు)

సా. 6-00 ఎ వార్తలు 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వార్తలు 8-00 పి. కుప్పస్వామి: వయొలిన్ 8-45 ఎ వార్తలు 9-15 జానపద గేయాలు 9-30 ఎ వార్తలు 11-05 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 శుభోదయం 6-45 భక్తి రంజని 7-15 సంగీత శిక్షణ 7-30 వాద్యబృందం 8-15 ప్రాంజలి 8-30 వోలేటి వెంకటేశ్వర్లు.

మ. 12-30 (హైదరాబాద్‌నుండి రిలే) 1-30 వార్తలు-వ్యాఖ్యలు 2-00 బొమ్మరిల్లు.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ప్రసంగం ఎం. రాధాకృష్ణమూర్తి 7-45 (హైదరాబాద్‌నుండి రిలే) 8-00 కల్పలత 8-45 లలిత సంగీతం 11-05 ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

(416.7 మీటర్లు)

ఉ. 6-45 మంగళగానం 7-00 తిరుప్పావై తిరువెంబావై 7-30 రాధానారాయణన్: వయొలిన్ 8-00 మధురగీతం.

మ. 1-00 కదంబం 1-30 గానమంజరి 1-50 గీతమంజరి 2-10 వాద్యగోష్ఠి 2-25 గోపతి కృష్ణమూర్తి.

సా. 5-30 తేదియార్ నారాయణస్వామి 6-20 గ్రామస్థులకు 7-30 డి. విమల 8-45 నెల్లిశైలి మెట్టులో 9-00 చిత్రగానం 11-00 ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

(211.3, 60.98 మీ)

ఉ. 6-45 ఎ వార్తలు 7-15 సుప్రభాతం 7-30 ఎ వార్తలు.

(211.3, 41.90 మీ)

మ. 1-00 ఎ వార్తలు 1-40 గీతమంజరి 3-00 ముత్తుక్కుమియల్.

(211.3, 60.98 మీటర్లు)

సా. 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వార్తలు 6-35 రాధానారాయణన్: వయొలిన్ 7-15 సంగీతమాల 7-30వాయిస్ (మిళం) 8-00 ఎ వార్తలు 8-30 తేదియార్: నారాయణస్వామి 9-45 పాశ్చాత్యసంగీతం 11-05 ప్రసార సమాప్తి.

రాష్ట్రవార్తలు

శ్రీ గోదావరిజిల్లా మార్కెటింగ్ ఫెడరేషన్

పాలకవర్గం పదవీకాలం పొడగింపు

ఏలూరు, జనవరి 1: పశ్చిమ గోదావరిజిల్లా సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ పాలకవర్గ పదవీకాలాన్ని పేటబుడి మూడు నెలలు పొడగిస్తూ ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల రిజిస్ట్రార్ ఉత్తర్వు జారీచేశారు: ప్రస్తుత పాలకవర్గ పదవీకాలము డిశంబరు 31 వ తేదీకి అంతమయినవలసి వుండినది.

మూడవ పాలకవర్గాన్ని ఎన్నుకునేందుకు డిశంబరు 15 న, ప్రస్తుత పాలకవర్గము వారు సంఘ సర్వసభ్య సమావేశం జరిపారు. కాని, సభ్యులలో కొందరు యీ ఎన్నికలు జరుగరాదని హైకోర్టులో దావా దాఖలుచేసి తాత్కాలిక నిలుపుదల ఉత్తర్వులు పొందారు. ఆ కారణంగా ఎన్నికలు ఆగిపోయినవి. డిశంబరు 18 వ తేదిన హైకోర్టు జారీచేసిన తాత్కాలిక నిలుపుదల ఉత్తర్వులు రద్దయినవి. కాని, నిబంధనల ప్రకారం, డిశంబరు ఆఖరులోగా ఎన్నికలు జరుపడానికి పాలకవర్గానికి వీలు లేకుండ పోయింది.

రు 22 వేల పెట్టుబడితో, గంటకు 4 టన్నుల చిత్యం తయారుచేసే ఆధునిక మిల్లును రాష్ట్రంలో ఏర్పాటుచేసే బాధ్యతను ప్రభుత్వము యీ ఫెడరేషన్ వారికి అప్పజెప్పి, ఆ పథకమును నంజూరుచేసింది. ఈ పథకము జయప్రదం కావాలంటే సమర్థవంతమైన కొత్త పాలకవర్గం అవసరం.

పై కారణాలవల్ల కొత్త పాలకవర్గం ఎన్నికలు జరిపించేందుకు వీలుకల్పించే నిమిత్తము (ప్రస్తుత పాలకవర్గం పదవీకాలం పొడిగించడమైనదని రిజిస్ట్రారు తెల్పారు.

కర్నూలు జిల్లా మహిళా సంఘం

కర్నూలు, డిసెంబర్ 25: కర్నూలు జిల్లా మహిళాసంఘ సమావేశము గత సోమవారం శ్రీమతి కడప రామసుబ్బమ్మ అధ్యక్షతన జరిగినది. ఈ క్రిందివారితో జిల్లా సంఘం ఒకటి ఏర్పాటు చేయబడినది:

గౌరవ అధ్యక్షురాలు: శ్రీమతి రేణుకా దేవీపాధ్యాయ. అధ్యక్షురాలు: శ్రీమతి పి. సమంధరాదేవి. ఉపాధ్యక్షురాలు: శ్రీమతి శ్రీనివాసన్, శ్రీమతి శడగోపన్, శ్రీమతి చల్లా అనసూయ రామిరెడ్డి శ్రీమతి లక్ష్మీ వెంకటేశ్వరరావు. ప్రధానకార్యదర్శి: శ్రీమతి బి. పంకజం. సహాయ కార్యదర్శులు: శ్రీమతి వై. వి. శేషమ్మ, శ్రీమతి సి. టి. తిలక్. ఆర్థవైజింగ్ కార్యదర్శులు: శ్రీమతి పి. సులోచన, శ్రీమతి ఎన్. వి. రమణమ్మ, శ్రీమతి విజయ, శ్రీమతి గోపాల్ సింగు. కోశాధికారి: శ్రీమతి కీలా. సభ్యులు: శ్రీమతి జె. బొజ్జమ్మ సంగయ్య. ఎక్స్‌అఫీషియో సభ్యులు: శ్రీమతి కె. రామసుబ్బమ్మ టి. చంద్రమతీదేవి. ఇంకా కొంతమంది సభ్యులను ఎన్నుకోవలసివున్నది.

కర్నూలు స్త్రీల కళాశాల వార్షికోత్సవం

కర్నూలు, డిశంబరు 20: స్థానిక స్త్రీల కళాశాల వార్షికోత్సవం గత సోమవారం జరుపబడినది, ప్రిన్సిపాల్ కుమారి బి. పంకజం వార్షికనివేదికను సమర్పిస్తూ, శ్రీమతి కళారెడ్డి సాలమ్మ విద్యార్థినులకోసం రు 3 వేలు విరాళంగా యిచ్చారని తె

చైనా అణ్వస్త్రం ముప్పును సమితి, అగ్రరాజ్యాలు అరికట్టాలి

చైనా ఇంకో ఆరోపణ

సరిహద్దులనుధాటి సైన్యాలు అతిక్రమించాయట

పెకింగ్, జనవరి 6: చైనా-సిక్కిం సరిహద్దులను భారత సైన్యాలు బాలాసారు అతిక్రమించినట్లు ఆరోపించి పెకింగ్ భారత్‌కు ఇంకో ఆరోపణను అందజేసింది.

జనవరి 3 న చైనా విదేశాంగశాఖ ఇటువంటి ఆరోపణతో కూడిన ఒక లేఖను పెకింగ్‌లోని భారత రాయబారి కార్యాలయానికి అందజేసింది.

పదంబరు 6 న భారతదేశం ఒక ఉత్తరం వ్రాసిందని, దానికి ఇది చైనా ప్రత్యుత్తరమని నవచైనా వార్తాసంస్థ తెలుపుతున్నది.

కాంగ్రెస్ కార్యవర్గంచే తీర్మానం ఆమోదం

దుర్గాపూర్, జనవరి 6:

అణ్వస్త్ర వినియోగంవల్ల మానవజాతి మట్టుపెట్టుకొని పోగలదన్న విషయాన్ని ఐక్యరాజ్యసమితి, అగ్ర అణ్వస్త్ర రాజ్యాలు గమనించి ప్రపంచధ్వంసానికి తేవడం అవసరమని అంతర్జాతీయ వ్యవహారాలపై అఖిల భారత కాంగ్రెస్ కార్యవర్గం ఈ రాత్రి రూపొందించిన ముసాయిదా తీర్మానంలో పేర్కొన్నది.

భారతప్రజ క్షేమ సౌభాగ్యాలకు అణుశక్తి వినియోగాన్ని ద్విగుణీకృతం చెయ్యాలని తీర్మానం పునరుద్ఘాటించిందికూడా.

గురు, శుక్రవారాలలో జరుగనున్న విషయ నిర్ణయసంఘ సమావేశంలో ఈ తీర్మానం పరిశీలించబడనున్నది.

నిబంధనవిధానము, శాంతియుత సహజీవనము, శాంతేతర కార్యక్రమాలకు అణుశక్తి వినియోగ నిషేధంతోనవీ సంపూర్ణ సార్వత్రిక నిరాయుధీకరణ సాధన ఇకముందుకూడా భారత జాతీయ కాంగ్రెస్ ధ్యేయమని తీర్మానం విశదపరచింది.

చైనా అణ్వస్త్రపాటవపరీక్ష జరపడం గురించి ప్రస్తావించి, అణ్వాయుధ వ్యాప్తివల్ల మానవజాతి మనుగడకే ఏర్పడగల ముప్పును ఎదిరించడంలో శాంతిప్రియ రాజ్యాలన్నీ ఏకం కావాలని ఉద్బోధించింది.

కైరోలో జరిగిన నిబంధరాజ్యాల మహాసభ ఆమోదించిన పథకంలోని శాంతియుత సహజీవనం సూత్రాలను ఐక్యరాజ్యసమితి సర్వ సభ్యులూ కూడా ఆమోదించగలదనే ఆశాభావాన్ని తీర్మానంలో వ్యక్తంచేశారు. పరస్పరాభివృద్ధులపై దాడులను విరమించే అంశం ప్రత్యేకించి ఆమోదింపబడగలదనే ఆశాభావాన్నికూడా ప్రకటించారు.

ప్రభుత్వపు అణుశక్తి విధానంపై కార్యవర్గ సమావేశంలో స్వేచ్ఛగా, విస్తృతమాటంగా చర్చలు జరిగినవని విదేశవ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ వేటిరాత్రి విలేకరుల గోష్ఠిలో అన్నారు.

ఇదివరకు వ్యతిరేకించినవారుకూడా ఇప్పుడు ప్రభుత్వవిధానంపైనే మొగ్గుతున్నారన్నారు.

సోవియెట్ ప్రధాని శ్రీ కోసిగిన్ భారత్ రాకగురించి ఒక విలేకరి అడుగగా శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి సోవియెట్ రష్యాలో పర్యటించి మీదటే శ్రీ కోసిగిన్ భారత్ రాగలరన్నారు.

కార్యవర్గం ఆమోదించిన తీర్మాన పాఠమిది:

"అంతర్జాతీయ పరిస్థితిలో ఇటీవలి పరిణామాలదృష్ట్యా అంతర్జాతీయ శాంతిభద్రతల రక్షణలో నిబంధన విధానము, శాంతియుత సహజీవనమూ మరింత ప్రముఖస్థాన వహించగలవు. ఇకముందుకూడా వీటినే కొనసాగించాలని అఖిలభారత జాతీయకాంగ్రెస్ పునరుద్ఘాటిస్తున్నది.

ప్రపంచంలో కొన్నిచోట్ల బలప్రయోగం జరిగినందువల్లను, అందువల్ల ప్రపంచశాంతికి ప్రమాదం వాటిల్లినందునను సంపూర్ణసార్వత్రిక నిరాయుధీకరణ సాధించడానికి, శాంతేతర కార్యాలకు అణుశక్తి వినియోగాన్ని నిషేధించడానికి మరింతగా కృషిసల్పాలని కాంగ్రెస్ అభిప్రాయపడుతున్నది.

విజ్ఞానశాస్త్ర రంగంలో సాధించిన నిజమైన అభ్యుదయం మానవజాతి శాంతి సౌభాగ్యాలనే వినియోగించాలి. భారతప్రజల క్షేమ సౌభాగ్యాలకే అణుశక్తి వినియోగం జరగగలదని, ఈ సందర్భంగా కృషి ద్విగుణీకృతం చెయ్యబడగలదని కాంగ్రెస్ ప్రకటిస్తున్నది.

"ప్రపంచాభిప్రాయాన్ని భాతరు చెయ్యకుండా, అణ్వస్త్రపాటవపరీక్షా నిషేధానికై జరుగుతున్న కృషిని లెక్కచెయ్యకుండా చైనా అణ్వాయుధపాటవపరీక్షను జరపడాన్నికాంగ్రెస్ గర్హిస్తున్నది.

"ఇప్పుడు శాంతిప్రియ రాజ్యాలన్నీ నికృష్ట మానవజాతి మనుగడకు ఏర్పడిన మహాప్రమాదాన్ని అరికట్టాలి. ఐక్యరాజ్య సమితి, అగ్ర అణ్వస్త్ర రాజ్యాలూ ఈ సమస్యపై అత్యవసరంగా దృష్టిని సారించి ప్రమాదాన్ని నివారించాలి. "లోగడ మాస్కోలో జరిగిన అణ్వాయుధపాటవపరీక్షా నిషేధపరిమిత ఒప్పందంపై మిగిలిన రాజ్యాలుకూడా సంతకాలు చెయ్యగలవని కాంగ్రెస్ ఆశిస్తున్నది. భూగర్భ పరీక్షలకుకూడా అది వర్తింప చెయ్యబడాలి.

"శాంతియుత సహజీవన సూత్రాలను కైరో మహాసభ పునరుద్ఘాటించడం హర్షదాయకం. ఐక్యరాజ్య సమితి తన 20వ వార్షికోత్సవ సమావేశంలో ఈ సూత్రాలను ధ్రువపరచగలదని కాంగ్రెస్ ఆశిస్తున్నది. పరరాజ్యాల ప్రాదేశికాధికారాలలోను, రాజకీయ స్వాతంత్ర్యంలోను ఎటువంటి జోక్యం కలిగించుకోరాదనే సూత్రానికి కాంగ్రెస్ అధిక ప్రాధాన్యమిస్తున్నది. బలప్రయోగంద్వారా, బలప్రయోగంద్వారా సాధించినవని గుర్తించబోమని, స్థిర పరిష్కారాలు తీసుకురాలేవని కైరో మహాసభ చేసిన నిర్ణయాలకు ప్రత్యేక ప్రాధాన్యం కలదు.

"ఏ రాజ్యమూ మరొకరాజ్యం వ్యవహారాలలో సూటిగాగాని, పరోక్షంగాగాని, విద్రోహంతోగాని, ఆర్థిక, రాజకీయ, సైనికాది ఒత్తిడుల ద్వారాకాని జోక్యం కలుగజేసుకోరాదు.

"ఆసియా, ఆఫ్రికా రాజ్యాలలో, నిర్మించి పెరుగురాజ్యాలలో మన సంబంధాలను వేటు తరం చెయ్యడానికై జరుగుతున్న కృషివల్ల కాంగ్రెసు సంతృప్తిని ప్రకటిస్తున్నది.

అణ్వస్త్రోత్పత్తికి వ్యతిరేకత

భారత్ స్వయంగా అణ్వస్త్ర రక్షణపటిమ సాధించాలే నూచనను కాంగ్రెసు కార్యవర్గం తోసివుచ్చింది.

చైనా అణ్వస్త్ర పాటవపరీక్ష జరపడం గురించి, భారత్ అణుశక్తి విధానంగురించి చర్చించేందుకు అఖిలభారత కాంగ్రెసుసంఘ రహస్య సమావేశం గురు, శుక్రవారాలలో రాత్రివేళ జరుగుతుందని అధికారంగా తెలియవచ్చింది.

నేడు కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో చైనా అణ్వస్త్రానికి భారత్ సమాధానమేమిటి? అన్న విషయంపై చర్చ జరిగింది.

భారత్ అణ్వస్త్రాన్ని తయారు చెయ్యరాదనేవారే ఎక్కువమందివున్నా, తయారు చెయ్యవలెనని కొందరు యింకాభావిస్తున్నారు.

మూయిదా తీర్మానాన్ని శ్రీ స్వరణ్ సింగ్ మొదట తయారుచేశారు. ప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, ఆయనా కలసి కొన్ని మార్పులుచేసి కార్యవర్గానికి నివేదించారు.

పి. డబ్ల్యు. డి. కార్మికుల ఉద్యోగుల తగ్గింపు

విద్యుత్ శాఖ ఉద్యోగుల సంఘం విమర్శ

హైదరాబాద్, జనవరి 6: పి.డబ్ల్యు.డి కార్మికులలో 300 మంది తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీ బోర్డుచేసిన నిర్ణయం విద్యుచ్ఛక్తి ఉద్యోగుల సంఘం వారి విమర్శకు గురిఅయింది.

యూనియన్‌తో సంప్రదించకుండానే కార్మికులను తగ్గించడము చాలాహీనమైన చర్య అని మజార్‌సభ నాయకుడు శ్రీ మహాదేవసింగ్ నేటి ఉదయం విలేకరుల సమావేశములో చెప్పారు.

300 మందిని తగ్గించడము దురుద్దేశ్యములో తీసుకున్న ప్రతీకార చర్యయనీ అవివేకతతోకూడినదనీ శ్రీ మహాదేవసింగ్ అన్నారు.

ఈ వ్యవహారములో కల్పించుకొని న్యాయం జరిపించవలసిందిగా కోరేనిమిత్తము 13 వ తేదీన పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీసుబ్బారెడ్డిని కలుసుకోనున్నట్లు శ్రీ మహాదేవసింగ్ తెలియజేశారు.

తుఫాన్ బాధితులకు సహాయం

రోటరీక్లబ్‌చే నిధి వసూలు

హైదరాబాద్, జనవరి 6: హైదరాబాద్ రోటరీక్లబ్ ధనుష్కోటి, రామేశ్వరం తుఫాను బాధితుల సహాయార్థము నిధి వసూలును ప్రారంభించింది.

డిసెంబరు 30 న జరిగిన సమావేశములో అక్కడికక్కడ సభ్యులుండి రు 1200 లు వసూలు అయింది. ఇంకా మరికొన్ని విరాళాలు రానున్నవి. లాటరియన్ శ్రీ రామస్వామి అయ్యంగార్ రు 100 లు విరాళము ప్రకటించడముతో ఈ వుదయము ప్రారంభమైంది.

హైదరాబాద్ హిందీ ప్రచారసభవారు సహాయనిధికి మద్రాస్ ముఖ్యమంత్రి పేర రు 101 లు పంపారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, వ్యాయశాఖామంత్రి ఖుర్షిద్‌అహమద్, ఇరువురినీ ఇందులో చూడవచ్చు. అధ్యక్ష ఎన్నిక ఫలితాలు తెలిసినవెంటనే అయూబ్ భవనంలో ఖుర్షిద్‌అహమద్ అయనను కలుసుకున్నారు.. (యు. పి. ఐ)

సౌరాష్ట్ర ప్రాంతంలో ఘోర అగ్ని ప్రమాదం

కర్మాగారం దగ్ధం: నల్గురి మృతి! రు. 20 లక్షలకు పైగా నష్టం

రాజకోట, జనవరి 7: ఇచ్చటకు 14 కిలోమీటర్ల దూరంలోవున్న కొఠారియా అనే చోట ఒక కర్మాగారంలో ఘోరమైన అగ్ని ప్రమాదం సంభవించి, నల్గురుమరణించారు. ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. ఇంకొక అతను ఆ తర్వాత మరణించాడు.

ఈ ప్రమాదంలో మరో 7 మంది ఒడిళ్ళ కాలాయి. వారిని ఆస్పత్రిలో చేర్చారు.

ఈ అగ్ని ప్రమాదం మూలంగా దాదాపు 20 లక్షల రూపాయలదాకా నష్టం వాటిల్లినట్లు తెలుస్తున్నది.

సౌరాష్ట్రప్రాంతంలో ఇంతటి అగ్ని ప్రమాదం ఇటీవల కాలంలో జరగలేదు. విన్నమధ్యాహ్నం ఈ అగ్నిదాహం ప్రారంభమైంది. ఆతర్వాత ఫ్యాక్టరీ అంతను చుట్టుముట్టింది. ఫ్యాక్టరీ ఆవరణలో తెలగనీండి, వేరుసెనగ దిప్పలు తగలబడిపోయాయి. కర్మాగారంలోని యంత్రాలన్నీ నాశనమైనాయి.

జాంనగర్‌నుంచి, మోర్వినుంచి జేత్‌పూర్‌నుంచి గోండల్‌నుంచి అగ్నిమాపకపు యంత్రాలను రప్పించారు. రాజకోటనుంచిగూడా ఇటువంటి యంత్రాలు వచ్చాయి. సాయంత్రం ఆరుగంటలదాకా అగ్ని నల్లారలేదు.

ఈ అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఫ్యాక్టరీలో ఎంతమందివున్న ఇంకా సరిగ్గా తేలలేదు.

ప్రక్కనే ఒక పెట్రోలు 'టాంకు'పద్ద పని చేస్తున్న 12 మంది ఆధ్వర్యనశాఖాగ్నికి ఆహుతికాకుండా తప్పించుకోగల్గారు. వారు తప్పించుకుని బయటపడిన వెంటనే ఆ "టాంకు" బద్దలైంది.

పెట్రోలు "టాంకు" కారులోవున్నందువల్ల ఈ అగ్నిప్రమాదం ఆరంభమైందని కర్మాగారం యజమానుల ప్రతినిధి ఒకరు అన్నారు. ఈ ప్రతినిధి అంచనా ప్రకారం ఇందులోనుల్ల కల్గిన నష్టం రు. 24 లక్షల దాకా వుండవచ్చునని తెలుస్తున్నది. ఇందులో రు. 14 లక్షలు ఫ్యాక్టరీ, భవనాలు విలువ.

ఆహార మండలాల రద్దు సమస్య

దుర్గాపూరులో చర్చ జరిగే సూచన

న్యూఢిల్లీ, జనవరి6: ఆహార మండలాల రద్దు సమస్యను కాంగ్రెస్ కార్యవర్గం దుర్గాపూర్‌లో ఇష్టాగోష్ఠిగా చర్చించుతుందని తెలుస్తోంది.

వివిధ రాష్ట్రాలమధ్య ఆహారధ్యాలు యథేచ్ఛగా రవాణా అయేటందుకు వీలుగా ఈ మండలాలను రద్దుచేయాలని గుజరాత్ ప్రభృతిరాష్ట్రాలు కోరుతున్నాయి. ప్రభుత్వం ఈ విషయమై ఇంతవరకూ ఏమీ చెప్పివుండలేదు. కాని ఆహార మంత్రి మాత్రం మామూలు దరిమిలా ఈ విషయం ఆలోచిస్తామని అనివున్నారు.

కేరళలో కామరాజ్ పర్యటన

13, 14, 15 తేదీలలో

దుర్గాపూర్, జనవరి 7: జనవరి 13, 14, 15 తేదీలలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ కేరలలో పర్యటన సాగించగలరని తెలియవస్తున్నది.

జనవరి 11 వ శ్రీ కామరాజ్ దుర్గాపూర్‌నుంచి బయలుదేరుతారు. అక్కడినుంచి మద్రాసుకువచ్చి, మద్రాసునుంచి త్రివేండ్రంకు బయలుదేరిపోతారు. జనవరి 13 వ ఆయన త్రివేండ్రం చేరుకుంటారు.

ఆహార మంత్రి 'వ్యాపారి' పాత్ర

కలకత్తా, జనవరి 5: కేంద్ర ఆహార మంత్రి పి. సుబ్రహ్మణ్యం వేడెక్కడ కొచెంసేపు 'వ్యాపారి' పాత్రను వహించారు.

ఈ నగరంలో చట్టబద్ధమైన రేషనింగును ప్రవేశపెట్టే సందర్భంలో శ్రీ సుబ్రహ్మణ్యం ఒక అంగడిలో వ్యాపారిగా కూర్చుని, ముఖ్యమంత్రి పి. సి. సేన్ కొన్నటువంటి బియ్యం, గోధుమలు, వంచదారకు బిల్లు (వాసి, డబ్బు) పుచ్చుకొన్నారు.

ఈ రేషనింగు ప్రారంభోత్సవంలో ప్రసంగిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం ఇక్కడ దొంగ రేషనుకార్డులు 10 లక్షలు పుట్టుకు తెలిసిందనీ, అట్టివి చెలామణీకాకుండా ప్రజలు తోడ్పడాలనీ, నాసిరకం రాపోరధాన్యాలను అమ్మకానికి పెట్టేవారి రెటరిక్ నానరే కనిపించకుండాశిక్షించటంజరుగుతుందనీ అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

హైదరాబాదు, జనవరి 7: ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవము జనవరి 16 వ తేదీ సాయంత్రం 5 గంటలకు విశ్వవిద్యాలయం ఆవరణలో జరుగుతుంది. కేంద్ర విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్లా స్నాతకోపన్యాసము చేస్తారు.

భువనేశ్వర్ తీర్మానం లక్ష్యాల పునర్విమర్శ

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో సభ్యుల కోర్కె: కొత్తముసాయిదా తయారీకి ఉపసంఘం

దుర్గాపూర్, జనవరి 6:

ఆర్థిక, సాంస్కృతిక వ్యవహారాలు-ప్రస్తుత పరిస్థితిని గురించిన తీర్మానాన్ని కాంగ్రెస్ కార్యవర్గం ప్రప్రథమంగా పరిశీలిస్తుంది. 69 వ కాంగ్రెస్ మహాసభకు కార్యక్రమాన్ని ఖరారుచేసే నిమిత్తం నేడిక్కడ సమావేశమైన కాంగ్రెస్ కార్యవర్గం రెండుగంటలసేపు చర్చ జరిపినప్పిమ్మట, కొత్త ముసాయిదాను తయారుచేయటానికి ఒక ఉపసంఘాన్ని నియమించాలనే కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ సూచనను ఆమోదించింది.

శ్రీ గుల్జారిలాల్ నందా తయారు చేసిన ముసాయిదాతీర్మానం. ఎనిమిదిపుటలదాకా వుంది. ముఖ్యమైనవిధానాలపై కొంచెంహెచ్చు తగ్గుగా భువనేశ్వర్ తీర్మానం పంథాలోనే ఈ తీర్మానం నడిచింది. పోతే భువనేశ్వర్ కాంగ్రెస్ తరువాత దేశంలో తటస్థించిన పరిణామాలను, ముఖ్యంగా క్లిష్టంగా తయారైన ఆహార పరిస్థితిని ఈ తీర్మానం ఉట్టంకించింది. భువనేశ్వర్ తీర్మానాన్ని ప్రాతిపదికగా తీసుకొని ఈ తీర్మానం ఆర్థికపరిస్థితిని సమీక్షించేదిగా ఉండాలని కార్యవర్గం భావించింది.

ప్రధానమైన సిద్ధాంతాలను తిరిగి నొక్కి చెప్పవలసిన అగత్యంలేదనీ, ఆర్థిక వ్యవహారాలపై ప్రస్తుత అలోచన ఏవిధంగా ఉన్నదీ వివరిస్తే సరిపోతుందనీ కొందరు సభ్యులు సూచించారు. ఇతరసభ్యులు, భువనేశ్వర్ తీర్మానంపైనే అంతా పడవాలని భావిస్తున్నారు. ఆ తీర్మానాన్ని, కాంగ్రెస్ ఆర్థిక లక్ష్యాలకు ప్రాతిపదికగా తీసుకొని ఆ తరువాత ఏమైనా అభివృద్ధి జరిగివున్నట్లయితే, భువనేశ్వర్‌పద్ద వివరించిన పరిస్థితినిబట్టి నిర్ణయించాలని వీరివాదం.

"భువనేశ్వర్ తీర్మానంలో ఉదహరించిన విధానాలనుఅమలుజరిపారా? అట్లా అమలుజరిపినట్లయితే, యిప్పటివరకు ఎంత అభివృద్ధి సాధించారు?" అని చాలామంది సభ్యులు నిగ్గదీసి అడిగారు. ఆవిధంగా అడగటంలో విచిత్రం ఏమీలేదు. భువనేశ్వర్ తీర్మానంలో పేర్కొన్న ఒకలక్ష్యం ఏమంటే — అయిదవ ప్రణాళిక ఆఖరుకు దేశంలోని ప్రతి పురుషునికీ, స్త్రీకి, బిడ్డకు, తగినంత ఆహారము, వస్త్రము, గృహవసతి లభ్యమై తీరాలి.— క్రిందటి సంవత్సరంలోని పరిణామాలు, దేశాన్ని, యీ లక్ష్యం దిశగా ఎంతదూరం తీసుకువెళ్లాయి?—అనే విషయంపై కొంత సమాచారం తెలుసుకోవాలని చాలామంది సభ్యులు కోరుతున్నారు.

భువనేశ్వర్ తీర్మానంలో ప్రతిపాదించబడిన ప్రకారం దేశంలోని బియ్యపు మిల్లులను జాతీయం చేయాలనే సూచన: దేశంలో ఎక్కడైనా అమలుజరపటానికి యోచనజరిగిందా? అనే అంశంపై కొంతచర్చ జరిగినట్లు తెలుస్తున్నది. ఈ ప్రతిపాదన అసాధ్యమైనదిగా కనిపించినందువల్ల దానిని ఎక్కడ అమలు జరుపలేదని శ్రీ నందా తెలియ జరిచినట్లు గూడా తెలియవచ్చింది. ఈ సూచనను తీర్మానంలో ఉదహరించ జేయటానికి ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ ఎంతో పట్టుపట్టి ఉన్నారు. అలాంటప్పుడు యీ పథకాన్ని ఆఖరుకు, ఆ ఒరిస్సా రాష్ట్రంలో గూడా అమలుజరిపి ఉండలేదు. అలాంటి అసాధ్యమైన పథకాన్ని భువనేశ్వర్ కాంగ్రెస్ ఆర్థిక తీర్మానంలో ఎట్లా ఉట్టంకించారు? అని సభ్యులు నిగ్గదీసి అడుగుతున్నారు. కార్యవర్గం యింకా యీ విషయాన్ని గట్టిగా పట్టించుకోలేదు.

ఇక కంట్రోల్స్ విషయం ఉండనే ఉంది. అది మొదలూ, చివరా లేని ఒక "రావణాకాష్ఠం" ఆహారపరిస్థితి విషయంలో, వంటనీకి సంబంధించినంత వరకు — ముఖ్యంగా లోటు రాష్ట్రాల్లో 'కంట్రోల్స్' నిధిగా ఉండి తీరాలని చాలామంది కాంగ్రెసు వాయకులు అభిప్రాయపడుతున్నారు.

మొత్తంమీద కార్యవర్గం చర్చ ఒకవిధిష్ట విషయాన్ని విస్మరించకుండా, శాఖా చంక్రమణంగా తయారైంది.

గ్రామీణ రంగానికి, పరిశ్రమల స్థాపనకే కాదనీ యివ్వవలసిన ప్రాముఖ్యాన్ని గురించి చాలామంది సభ్యులు కలవరపాటు వ్యక్తం చేశారు. గ్రామాల్లో నిరుద్యోగులకు తగినంతగా పనిలేనివారికి ఉద్యోగ నష్టపాయం కల్పించేందుకు వీలుగా మొత్తంమీద పరిశ్రమలను గ్రామీణ ప్రాంతాల్లో స్థాపించాలి భావించేవారు డా. రామ్‌సుభాగ్‌సింగ్‌లాంటి ప్రముఖులలో పాటు చాలామంది ఉన్నారు. ఇప్పటివరకు బయల్పడిన వాస్తవ ప్రణాళికా స్వరూపం, భువనేశ్వర్ తీర్మానాన్ని పూర్తిగా పరిపాలించ చేయలేదనిగూడా వీరు విమర్శిస్తున్నారు. ఆఖరుకు, ముసాయిదా తీర్మానానికి కొన్ని మార్పులు, చేర్పులు చేయవలసినదిగా శ్రీ నందాను, శ్రీ సుబ్రహ్మణ్యాన్ని కోరటం జరిగింది.

తీర్మానంలో సూచించబడిన పాలకయంత్రాంగంపై పునర్వ్యవస్థీకరణ ఎంతవరకు కొనసాగించబడ్డదీ తెలియబరచ వలసినదిగా కొందరు కోరారు. ఉపసంఘంలో శ్రీయుతులు జి. ఎల్. నందా, టి. టి. కృష్ణమాచారి, సి. సుబ్రహ్మణ్యం, వి. కె. కృష్ణమీనన్, యు. ఎన్. ఢేబర్, ఎ. పి. వాయక్, ఉన్నారు.

నేటి సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షుడు, ప్రధానమంత్రితోకాక, కార్యవర్గ సభ్యులు, మరో డజనుమంది ప్రత్యేక ఆహ్వానితులు హాజరైనారు.

సమావేశానంతరం, ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, కొంతవరకు కంట్రోలు లోనవో, ఆర్థికకట్టుబాటును స్వీకరించేందుకు పార్టీ సిద్ధపడితేనే ప్రణాళికా బద్ధమైన ఆర్థిక వ్యవస్థయొక్క లక్ష్యాలను సాధించటం సాధ్యంకాదని స్పష్టం చేశారు. ఉపసంఘంలో సభ్యుడైన శ్రీ కృష్ణమాచారి నేటి చర్చలో ప్రముఖపాత్ర నిర్వహించారు.

వాస్తవ ప్రణాళికకు లభ్యమైన సాధన సంపత్తి వివరాలు యింకనూ — ప్రభుత్వ వ్యాపారరంగాల్లో ఏదైనప్పటికీ—ఆయిదవ ప్రణాళిక ఆఖరుకు ప్రజలకు వాగ్దానంచేసి ఉన్న ఒక కనీసపు జాతీయ ప్రమాణాన్ని చాలా వరకు సాధించగలగేట్లు, వత్యావసర సరుకులను, సేవలను తగినంత ప్రమాణంలో ఉత్పత్తి చేయటం ప్రధానమైన విషయంగా ఉండాలని ముసాయిదా తీర్మానం పేర్కొన్నది.

ఆర్థికాభివృద్ధి కొట్టవచ్చేటట్లు కనిపించాలనీ, అంతరాలను తగ్గించటానికి చర్యలు తీసుకోవాలనీ ఆర్థికశక్తి గుత్త పెత్తనాల కేంద్రీకరణను నిరోధించాలనీ యీ తీర్మానం కోరుతున్నది.

U.M.S. & GRUNDIG
RADIOS
అమ్మకము, సర్వీసు
ప్రకాశ్ ఎలెక్ట్రానిక్స్
నై.ఎం.సి.ఎ. బిల్డింగ్స్, రాయపేట హాస్పిటల్ ఎదురు, మద్రాసు-14.
రేడియో టాన్స్
డేవిడ్‌సన్ వీధి, మిర్జాటాకీస్ ఎదురు మద్రాసు-1.
శ్రీ గంగా రేడియో సర్వీస్,
37, గంగాధరేశ్వరర్ కోయిల్ వీధి, మద్రాసు-7.

ఉదితం



ఆల్-పర్పస్ స్టర్డర్ ఎకానమీ సైజు కొన్నప్పుడు



లిమికాల్ నిర్మాణం నుంచి మీకొక ప్రత్యేక బహుమానం: లిమికాల్ ప్రతి ఎకానమీ-సైజు డబ్బా (1.6 కి.గ్రా.—ఒక వారానికి సరిపోయేది) కొన్నప్పుడు ఒక విలువైన ఆల్-పర్పస్ స్టర్డరు ఉచితంగా ఇవ్వబడును. లిమికాల్‌ను మీకెక్కువగా ఇష్టమైన రుచిలో ఎన్నుకోండి—చాకొలెట్, నారింజ లేక అరటిపండు.

లిమికాల్ బరువు తగ్గుటకు, ఆరోగ్యంగా వుండుటకు సురక్షితమైన, ప్రీతికరమగు సాధన. చేయుటకు సులభం. అది మీ ఆకలిని తీర్చునట్టి శాకాహారం. లిమికాల్ ఒక్కొక్క పర్యాయం తీసుకొనినప్పుడు (4 టేబుల్ స్పూన్‌ల చిందుగా) అది సంపూర్ణ ఆహారం రోజువారీ మామూలు భోజనంలో సమానం కాని, తక్కువ క్యాలరీలతో (225 గ్రాములకు 900 క్యాలరీలు) విటమినులు మరియు ఖనిజములు చేర్చబడియున్న లిమికాల్ మిశ్రమాలను ఆరోగ్యంగా, బరువును తగ్గించి సన్నముగాను, నాజూకుగాను వుంచును.

లిమికాల్ పౌడర్ రెండు సైజులలో మీకు లభించును: ఎకానమీ సైజు (1.6 కి.గ్రా.) మరియు స్టాండర్డ్ సైజు (225 గ్రా.) మూడు రుచులలో: చాకొలెట్, నారింజ, అరటిపండు. లిమికాల్ బిస్కట్లు, 27 బిస్కట్లు గల ఒక డబ్బాలో లభించును.

లిమికాల్ వల్ల సన్నముగాను, నాజూకుగాను వుండండి.

31-1-1965 తేదీ వరకు పై బహుమతి ఇవ్వబడును.

చైనా ఇంకో ఆరోపణ

సరిహద్దులనుధాటి సైన్యాలు అతిక్రమించాయట

పెకింగ్, జనవరి 6: చైనా-సిక్కిం సరిహద్దులను భారత సైన్యాలు బాలాసారు అతిక్రమించినట్లు ఆరోపించి పెకింగ్ భారత్‌కు ఇంకో ఆరోపణను అందజేసింది.

జనవరి 3 న చైనా విదేశాంగశాఖ ఇటువంటి ఆరోపణతో కూడిన ఒక లేఖను పెకింగ్‌లోని భారత రాయబారి కార్యాలయానికి అందజేసింది.

పదంబరు 6 న భారతదేశం ఒక ఉత్తరం వ్రాసిందని, దానికి ఇది చైనా ప్రత్యుత్తరమని నవచైనా వార్తాసంస్థ తెలుపుతున్నది.

ద్రోణాచలం అసెంబ్లీ స్థానానికి ఉపఎన్నిక

కార్యక్రమంపై అధికార ప్రకటన

("ఆంధ్రపత్రిక ప్రతినిధి")

హైదరాబాద్, జనవరి 7: శ్రీ యన్. సంజీవరెడ్డి రాజీనామా ఫలితంగా ద్రోణాచలం నియోజకవర్గంనుండి రాష్ట్రశాసనసభ్యుని కొరకు జరగబోవుతున్న ఉపఎన్నిక కార్యక్రమంపై ఎన్నికలసంఘం దిగువవిధంగా ప్రకటించింది.

నామినేషన్ పత్రాలు దాఖలుచేయడానికి గడువు జనవరి 18, నామినేషన్ పత్రాల పరిశీలన జనవరి 20, ఉపసంహరణ తుది తేదీ జనవరి 23. అవసరమైతే పోలింగ్ ఫిబ్రవరి 14 న జరుగుతుంది.

ఈనెల 17 న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 7: ఈనెల 17 వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగబోవుతున్నట్టు తెలుస్తున్నది.

1965-66 సంవత్సరంలో రాష్ట్ర ప్రణాళికకు 86 కోట్ల 89 లక్షల రూపాయలమ కేటాయిస్తూ ప్రణాళికా సంఘం నిర్ణయం గైకొన్న వెనువెంటనే జరుగుతున్న రాష్ట్ర మంత్రివర్గసమావేశానికి ప్రాధాన్యం ఉన్నది.

రాబోవు ఆర్థికసంవత్సరం బడ్జెట్ ప్రతిపాదనలను రూపొందించే విషయం, అతివాద కమ్యూనిస్టువాయకుడు శ్రీ పంబూద్రిపాద్ వ్యాఖ్యానించారు. కేరళ ప్రదేశ్‌కాంగ్రెసు కార్యవర్గం ముసాయిదా ఎన్నికల ప్రణాళికను అమోదించింది.

ఫిబ్రవరి 6 లోగా నామినేషన్లు దాఖలు చేయాలి. 8 న వాటి పరిశీలన జరుగుతుంది. 11 లోగా ఉపసంహరణలు జరగాలి. రాష్ట్ర మంతటా పోలింగు ఒక్కరోజునే ముగుస్తుందని, మర్నాడు లెక్కింపుజరిగి ఫలితాల్ని మార్చి 6 సాయంత్రానికి ప్రకటించబడగలవని శ్రీ సుందరం వివరించారు. కేరళ ప్రభుత్వం కోరినట్లు నేటిరోజుమార్పు జరిగిందని చెప్పారు. కైస్తవజనాన్ని బాగా ప్రభావితమేసిన ఫిబ్రవరి 7 నుంచి 14 వరకు జరుగనున్నట్టు రాష్ట్రప్రభుత్వం తెలియజేసిందన్నారు. ఈ సమస్యకు 4 లక్షలమంది హాజరవుతారు. అసలు ఎన్నికలు ఫిబ్రవరి 15 న జరుగవలసివున్నది. క్రొత్త శాసనసభను మార్చి 30 లోగానే ఏర్పాటు చేయించడం తమ అభిమతమని వివరించారు. సరిగా ఆరోజున రాష్ట్రపరిపాలన అంతమవుతుంది. పోటర్ల జాబితాలు సవరించబడినవని పోలింగుకేంద్రాల జాబితాకూడా రూపొందించబడిందని చెప్పారు.

ప్రదేశ్‌కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక రెండు మూడు రోజులలో విడుదల కాగలదని కార్యదర్శి శ్రీ కె. ఎం. చాందీ తెలిపారు. అధికారంలోకొస్తే అవ్వక అమలు జరిపించే నిధంగా అది వుండగలదని నొక్కిచెప్పారు. నేటి కార్యవర్గ సమావేశానికి శ్రీ కె. సి. అబ్రహాం అధ్యక్షతవహించారు. ఎన్నికలను వాయిదా వేయడం గురించి ప్రశ్నించగా శ్రీ చాందీ, దానివల్ల పెద్ద లాభనష్టాలేమీలేవని, తాము మాత్రం పార్టీపనిని చురుకుగా సాగిస్తూనే వున్నామని చెప్పారు. నాలుగురోజులలో కాంగ్రెసు అభ్యర్థుల జాబితా ఖరారుచేసి కేంద్ర పార్లమెంటరీబోర్డు అమోదానికి నివేదించనున్నారని తెలియజేశారు. దుర్గాపూరు కాంగ్రెసు మహాసభలు పూర్తికాగానే శ్రీ కామరాజు ఎన్నికల ప్రచారానికై కేరళకు రాగలరని చెప్పారు.

ఎన్నికలంలో విలేకరులతో మాట్లాడుతూ శ్రీ పంబూద్రి

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ పుష్య శు॥ పంచమి
1965 సం॥ జనవరి 8 శుక్రవారం
శు॥ పంచమి ప. 1-25; పూర్వాభాద్ర తె. 6-22; వ్యఘం ప. 11-36 ల 1-18 శు.
శు॥ షష్ఠి జనవరి 9 శనివారం
శ॥ షష్ఠి ప. 2-20; ఉత్తరాభాద్ర (పూర్తి); వర్జ్యం సా. 4-23 ల 6-3 శు.

ఆంధ్రపత్రిక

ఒరుసటియు యెయుంచిన
నవరి యప్రియమును జన మనంబు కగు దా
పొరులకు నవి సేయకునికి
పరదుణము పరమ ధర్మప్రముఖులెల్లన్.
(ఎఱ్ఱాప్రగడ భారతము)

శ్రీ క్రోధి సం॥ పుష్య శు॥ పంచమి
శుక్రవారం

నిపుణుల సంఘం

ధవళేశ్వరం ఆనకట్ట పరిస్థితి పరిశీలించడానికి ఒక సంఘం ఏర్పాటు చేశారు. దీనికి ఉత్తర ప్రదేశ్ చీఫ్ ఇంజనీరు శ్రీ వి. సి. మిత్రా అధ్యక్షులు. ఈయనగాక మరో ముగ్గురుకూడా ఇందులో వున్నారు. వీరందరూ నిపుణులు; ఇంజనీర్లు. వీరికి ఈ ఆనకట్ట స్థితిని పరిశీలనచేసే బాధ్యత అప్పగిస్తూ, కొన్ని ముఖ్యవిషయాలను ఆలోచించవలసిందని కేంద్రం కోరుతున్నది. కొత్త ఆనకట్టను ఎక్కడ కట్టాలి? దాని పరిమాణం ఎంతగా వుండాలి? మొదలైన విషయాలను వీరు ముఖ్యంగా పరిశీలించవలసి వుంది. అంతేగాక, ఈ కొత్త ఆనకట్టను కట్టేలోగా ఇప్పటి ఆనకట్టను పటిష్టం చేయవలసిన అవసరంవున్నది గనుక, అందుకు మార్గాలను కూడా ఈ సంఘం అన్వేషించవలసి వుంటుంది.

ఈ సంఘం నివేదికను నాల్గు నెలలలోగా సమర్పిస్తుందని డా. కే. ఎల్. రావు వెల్లడి చేశారు. నిజానికి ఇందుకు నాల్గు నెలలు అనవసరం; ధవళేశ్వరం ఆనకట్ట దెబ్బతినిపోయిందన్న విషయాన్ని అందరూ అంగీకరిస్తున్నారు. డా. రావుకూడా ఆ విషయం అంగీకరిస్తూనే వున్నారు. బీటలు వారిన ఆనకట్టను పటిష్టంచేసే విషయం రాష్ట్ర ఇంజనీర్లు, రాష్ట్ర ప్రభుత్వమువారు ఆలోచిస్తూనే వున్నారు; అందుకుగాను తగిన పనులు చేస్తూనేవున్నాయి.

ఇప్పుడు ఈ సంఘంలోనివారు రాష్ట్ర ఇంజనీర్లకంటే ఈ విషయంలో ఎక్కువ విషయాలను వెలికితీసి నా తేల్చగలరా? వేరేమార్గాలను సూచిస్తారా? ఇందుకోసం వారి నివేదిక అందే వరకు ఆగిపోవాలా? ఒకవేళ ఆ నివేదిక ఆలస్యమైతే వారు చెప్పే 'మార్గాల'కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరీక్షిస్తూ కూర్చోవలసిందేనా?

వందఏండ్ల వ్యయప్రయాసం దాపురించిన ఈ ధవళేశ్వరం ఆనకట్ట విషయం ఇటీవల కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలమధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలలో కొంత తగాదా నడిచివున్నదన్న విషయాన్ని ఇక్కడ విస్మరించకూడదు. ఈ ఆనకట్టలో బీటలు కన్పిస్తున్నాయి కాబట్టే, ఈ ఆనకట్ట అయుర్దాయం నూరు సంవత్సరాలేనని నిర్ణయం అయివున్నది కాబట్టే గోదావరిపై బరాజ్ నిర్మాణానికి అడ్డుపడి, అందుకు సహాయం చేయవలసిందని రాష్ట్రం కోరింది. కేంద్రం ఈ 100 సంవత్సరాల "ఆయుర్దాయం" విషయమై పేచీపెట్టింది. కాటన్ దొర అన్నారా అని నిగ్గదీసింది. ఇప్పుడు డా. కే. ఎల్. రావు కూడా ఆనకట్ట పటిష్టంగా లేని మాట నిజమే అయినా, అది ఎడిపోదని హామీ ఇస్తున్నారు. ఆనకట్ట పడదు; కాని బీటలు ఇచ్చి శిథిలమైపోతుంది. మరమ్మతుచేస్తే మాసికిలు వేసిన వస్త్రంలాగా తయారవుతుంది. ఆ 'మాసికిలు' వేసే విషయం రాష్ట్రం ఎల్లా గూహించుకుంటుంది. ఇందులో కేంద్రం సహాయం కూడా రాష్ట్రానికి అనవసరం; దోతే కొత్త ఆనకట్ట నిర్మాణాన్ని గురించి, లేదా, బరాజ్ నిర్మాణాన్ని గురించి మాత్రమే సంఘం పరిశీలించి తగిన సిఫార్సులు చేయవలసివుంటుంది. అదే ఈ సంఘం ప్రధాన కార్యక్రమం కావలసివుంటుంది. అదిగాక వున్న ఆనకట్టకు 'మాసికిలు' వేయించడం విషయమై 'తగుసిఫార్సులు' చేయడమే ఈ సంఘం ప్రధాన లక్ష్యమైతే ఈ సంఘాన్ని వేసి ప్రయోజనం కూడా వుండదు.

ఈ సంఘం పరిశీలన చేయగల అంశాలను డా॥ రావు సరిగా వివరించకపోవడంచేత ఇట్టి అనుమానాలకు తావు ఏర్పడుతున్నది. కొత్త ఆనకట్టను కట్టితీరవలసిందే నన్నది డా॥ రావు స్వంత అభిప్రాయం; సంఘం అభిప్రాయం ఎట్లా వుంటుందో చెప్పలేము. ఉన్నదానిని పటిష్టం చేసినందువల్ల కొత్త ఆనకట్టతో ఇప్పుడు నిమిత్తంలేదన్న అభిప్రాయానికి ఈ సంఘంవస్తే అప్పుడు ఏమి చెయ్యాలి? ఇక్కడ ఈ సంఘం పరిశీలనకు పెట్టిన అంశాలు కొంతవరకు అస్పష్టంగా వున్నందువల్ల ఈ చిక్కు ఏర్పడుతున్నది. ఈ చిక్కు విడిపోవాలి అంటే సంఘం ఒక విషయాన్ని జరూరుగా పరిశీలన చేయవలసి వుంటుంది; అది కొత్త ఆనకట్టవిషయం; అందుకు నాలుగునెలల వ్యవధి అనవసరం.

సూపర్ గూడ్స్ ఎక్స్‌ప్రెస్ బండి

మద్రాసు కలకత్తాల మధ్య

మద్రాస్, జనవరి 7: మద్రాస్ -- కలకత్తామధ్య సూపర్ ఎక్స్‌ప్రెస్ గుడ్సు రైలును నడుపనున్నట్లు దీని వేళలు ప్రయాణీకుల రైళ్ల టైంటేబిల్‌లో ప్రకటించనున్నట్లు రైల్వేబోర్డు సభ్యుడు శ్రీ కృపాల్‌సింగ్ వెల్లడించారు.

ఈ నెల 5 వ తేదీన నగరములోని వాణిజ్య మండలుల ప్రతినిధులను కలుసుకున్నప్పుడు వర్తకులకు శీఘ్రంగా సరుకులు రవాణాచేసే సౌకర్యాలు కల్పించేవిమిత్తము, వేగము- నడిచే రవాణారైళ్ల ఆవశ్యకతలను రైల్వేసిబ్బందికి తెలియజేసేవిమిత్తము ఈ సూపర్ ఎక్స్‌ప్రెస్ గుడ్సు రైలును ప్రారంభిస్తున్నట్లు శ్రీ కృపాల్‌సింగ్ చెప్పారు.

మామూలు రోజుల్లోనైతే ఆదివారాలు శంపుదనాల్లో రైల్వేలను పూర్తిగా వినియోగించవలసిన అవశ్యకతమ అయిన ఉద్యాటించారు.

గేదెబూర్సు చాలా ఖర్చుతోకూడిన పనియని ఇతర మార్గాలద్వారా రవాణాసమస్య పరిష్కారము గావచ్చును మాత్రమే పూనుకోవలసిన పనిలేదని శ్రీ సింగ్ అన్నారు.

కరుకుల పాకింగ్ విధింపనలను పరిశీలించి భద్రతకు భంగములేకుండా చౌకగా పాకింగ్‌చేసే మార్గాలను మూలించడానికి ఒక సంఘాన్ని ఏర్పాటుచేసినట్లు రైల్వేబోర్డు సభ్యుడు తెలిపారు.

ప్రయాణీకుల రైళ్లగూర్చి ప్రస్తావిస్తూ అక్టోబరు టైంటేబిల్‌లో 154 కొత్త సర్వీసులు ప్రారంభించబడినవనీ వచ్చే టైంటేబిల్‌లో కూడా మరికొన్ని కొత్త సర్వీసులు వుండవచ్చునీ శ్రీ కృపాల్‌సింగ్ సూచించారు.

ఈ సారి టైంటేబుల్సు మార్చునప్పుడు రైళ్లవేగమును హెచ్చించడంవలనట్లు, (గేడియంట్లు, స్టీం పరిమితముగా వున్నందున పెట్టెలను అధికముగా చేయడానికి వీలు లేకుండా వున్నదనీ, ఓవెల్‌ఏర్పాట్లు జరిగినప్పుడు విస్తరణకు అవకాశాలు వుండవచ్చునీ శ్రీ సింగ్ తెలియజేశారు.

125-వజయంతి జరుగుతున్న భారతీయ ప్రముఖ పారిశ్రామికవేత్త

జంసెట్‌జీ టాటా

జనవరి 7 వ తేదీన అంతి, ఉపాలాశాఖ జంసెట్‌జీ టాటా 125 వ జయంతి సందర్భంలో ఒక ప్రత్యేక తపాలాబిళ్లను విడుదల చేశారు.

ఈ పారిశ్రామికవేత్తను, పరోపకారిని ఈ విధంగా గౌరవించటం ఇది తొలివసారి. 1958 లో భారత ఉక్కు పరిశ్రమ స్వర్ణోత్సవాల సందర్భంలో టాటా ఇనుము, ఉక్కు కంపెనీవారి జంసెట్‌పూర్ ఫ్యాక్టరీతోపాటు జంసెట్‌జీని మాపించే స్మారక తపాలాబిళ్లను జారీ చేశారు.

టాటా స్థాపించిన ఇనుము, ఉక్కు, కంపనీ పెక్కుసంవత్సరాలపాటు కామన్వెల్తులోకెల్లా పెద్దదైన ఉక్కు ఉత్పత్తి సంస్థగా ఉన్నది, విదేశీయులకు అయుర్దాయం అయిన స్థాపించిన ఇనుము, ఉక్కుకంపనీని జ్ఞప్తికి తెస్తుంది. కాని భారతీయులకు ఆయన పేరు అనేక ఇతర కార్యకలాపాలతో ముడిపెట్టబడి ఉన్నట్టుకూడా తెలుసును.

భారత చరిత్రలో సంచలనాత్మకమైన, ప్రధానమైన కాలంలో, రాజకీయంగా సాంఘికంగా పెద్దమార్పులు జరుగుతున్నరోజుల్లో ప్రముఖ వక్తలు, రచయితలు, రాజకీయ వేత్తలు స్వాతంత్ర్యానికి పోరాటం సాగిస్తున్న సమయంలో జంసెట్‌జీ పెరిగారు. ఆ సమయంలోకూడా, అంతర్విప్లవాలకూడా భారత దేశం సమగ్రమైన యథార్థమైన స్వతంత్ర రాజ్యంగా అవతరించటానికిముందు ఆరగకలసిన పని మరోకటి ఉన్నదని ఆయన గుర్తించారు. ఈపని పారిశ్రామికాభివృద్ధికి పూనుకోవటం, దేశయోక్క సహజ సంపదలను పూర్తిగా వెలికితీయటం.

ఆయన స్థాపించిన ప్రాజెక్టులపుట్టుపూర్వోత్తరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆయన స్థాపించిన ప్రాజెక్టులు ఇనుము, ఉక్కుపరిశ్రమ,జలవిద్యుత్ ఉత్పత్తిప్రాజెక్టు బెంగుళూరులో ఉన్నత శాస్త్రపరిశోధనకు ఆయన అభిలభారత సంస్థను నెలకొల్పారు ఆయన దేశ నిర్మాణ విధానంలో ఇనుము, ఉక్కు, విద్యుచ్ఛక్తి, శాస్త్ర పరిశోధనలకు ప్రాధాన్యత యిచ్చినప్పటికీ ఇతర కార్యరంగాలలోకూడా పని చేశారు. బొంబాయిలోని మొట్టమొదటి విలాసహోటలు 'తాజ్ మహల్'ను నిర్మించారు. ఒక నౌకాసర్వీసును ప్రారంభించారు. వత్తి తదితర పంటలను పండించటంలో శాస్త్రపద్ధతులను పాటించేవిధంగా ఆనేక ఇతర కార్యకలాపాల్లో ఆయన ఆసక్తి చూపారు.

జంసెట్‌జీ టాటాజీవితం సుపరిచితమైన గాథ. భారతదేశం అంతా హెచ్చులస్థాయిలోని పరిపూర్ణ స్వరూపంగా ఉండాలని ఆయన వాంఛించారు. ఆ ఉద్దేశానికి వాస్తవిరూపం యివ్వటానికి ఆయన పరిమితంగా పాటుపడ్డారు. ప్రస్తుత సంస్మరణలో ఆయన ఉద్దేశానికి ప్రత్యేకమైన ప్రాధాన్యత నిస్తున్నారు.

1958 మార్చి 3 వ తేదీన జంషెడ్‌పూర్‌వద్ద టాటా ఇనుము, ఉక్కుకంపెనీ స్వర్ణోత్సవాలలో పాల్గొంటూ కీ. శే. శ్రీ నెహ్రూ ఇటువంటి దృక్పథాన్ని గూర్చి మాట్లాడారు. ఆయన యిలా అన్నారు: "మనలో ఇప్పటి రోజులనుబట్టి ఆలోచించే వారికి మనముందు వారు ఎటువంటి స్థితిగతుల్లో, ఎటువంటి భావనా వాతావరణంలో నివసించారో గుర్తించకుండా వారుచేసిన కృషిని విన్నమాను మాడటం చాలాతేలిక.

"మీ యువకులలో కొందరు చాలా ధైర్యవంతులు ఉన్నారు. అసలు ఉన్నస్థితి ఏమిటో తెలిసినప్పుడు, అందుకు తగిన వాతావరణం ఉన్నప్పుడు ధైర్యంగా ఉండటం తేలికే. మందిలో కాకుండా వ్యక్తిగా ధైర్యాన్నిచూపించినప్పుడే కష్టాలు సంప్రాప్తమవుతాయి.

"క్రియలో, ఉద్దేశాలలో మీరు నాయకత్వం వహించవలసి ఉన్నప్పుడు అభిప్రాయవాతావరణానికి పరిధిదాటి నాయకత్వం అయినప్పుడు చూపించే ధైర్యమే నిజమైన ధైర్యం. అది శరీరకమైన ధైర్యం, మానసికమైన ధైర్యం లేక ఆధ్యాత్మికమైన ధైర్యం మీరు ఏది అనదలచుకుంటే అదే. ఇటువంటి ధైర్యాన్ని, దృక్పథాన్ని జంసెట్‌జీ టాటా ప్రదర్శించారు. వనభారత్‌ను స్థాపించిన పెద్దవారిలో ఒకరుగా ఆయనను గుర్తుకు తెచ్చుకుంటూ ఆయన స్మృతిని గౌరవించటం సరియైనదవని.

"మనకు నేడు ప్రణాళికా సంఘం ఉన్నది. పంచవర్ష ప్రణాళికలు ప్రథమ, ద్వితీయ, నిన్నందేహంగా తృతీయ, చతుర్థ ప్రణాళికలు ఉన్నాయి. కాని జంసెట్‌జీ టాటా తానే ఒక రకం ప్రణాళికా సంఘంగా తయారై తన స్వంత పంచవర్ష ప్రణాళికను, పంచవర్ష ప్రణాళికాదు అంతకన్నా ఎంతో పెద్దదైన ప్రణాళికను ప్రారంభించారు."

మీ విజయంలోని రహస్యం ఏమిటని వ్రశ్నించగా టాటా" నిజాయితీ, మక్కువమాటిగా ఉన్న వ్యాపార మార్గాలు' అనిచెప్పారు. కార్మికులపట్ల ఆయన సానుభూతితో కూడిన వైఖరిని ప్రదర్శించారు.

1877లో ఎంప్రెస్ మిల్లుల్లో జంసెట్‌జీ టాటా కార్మికులకు ప్రావిడెంటుఫండ్,బోనస్, ఆప్రెంటిస్ శిక్షకం, అటస్థలం, గ్రంథాలయాలు ముప్పు గు సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఫ్యాక్టరీలు, మిల్లు స్థలాలచుట్టూ మురికివాడలు తలెత్తే అవకాశాన్ని గూర్చికూడా ఆయన ఆలోచించే వారు. 1902 లో తమ ఉక్కు ప్రాజెక్టు విషయమై విదేశయాత్రకు వెళ్ళిన ఆయన కొడుకు దొరాబ్జీ టాటాకు యిలా వ్రాశారు. "నీవివ్వే చెట్లలో నిశాంతమైన నీడను నిర్మించేట్లు మాదు. అక్కడ పనిచేసేట్లు తొందరగా పెరిగే రకానివై ఉండాలి. వచ్చిక బయళ్ళు, తోటలకు బాగాస్థలం ఉండేట్లు చూడు. అంతిఆట, పాకీ, పార్కులకు పెద్ద పెద్ద స్థలాలను కేటాయించు హిందూ మోయాలు, మహమ్మదీయుల మసీదులు, క్రైస్తవుల చర్చిలకు స్థలాలను ఇచ్చేబెట్టు."

జంసెట్‌జీ టాటా ఇద్దరు కుమారులు దొరాబ్జీ, రతంజీలు సృష్టించిన అనేక టాటా ట్రస్టులద్వారా టాటాలు సంపాదించే సంపదలో 83 శాతానికి పైగా తిరిగి ప్రజలవద్దకు వచ్చి చేరుకుంటుంది. ఈ ట్రస్టుల నిర్వహణ జంసెట్‌జీ టాటాకు దానం, సరోపకారం విషయమై ఉన్న ఉద్దేశాలకు అనుగుణంగా నడుపబడుతున్నాయి.

"భారతీయుడు స్వయంగా పనులుచేసుకోవటం నేర్చుకోవాలి" అనేది ఆయన ఆశయం. ఆయన వితరణలో అధికభాగం ఈ లక్ష్యసిద్ధికి కేటాయింపబడింది. బెంగుళూరు పరిశోధనా సంస్థ నిర్వహణ జంసెట్‌జీ టాటాకు దానం, సరోపకారం విషయమై ఉన్న ఉద్దేశాలకు అనుగుణంగా నడుపబడుతున్నాయి.

"భారతీయుడు స్వయంగా పనులుచేసుకోవటం నేర్చుకోవాలి" అనేది ఆయన ఆశయం. ఆయన వితరణలో అధికభాగం ఈ లక్ష్యసిద్ధికి కేటాయింపబడింది. బెంగుళూరు పరిశోధనా సంస్థ నిర్వహణ జంసెట్‌జీ టాటాకు దానం, సరోపకారం విషయమై ఉన్న ఉద్దేశాలకు అనుగుణంగా నడుపబడుతున్నాయి.

1892 లో ఆయన ఇంగ్లండులో భారతీయులు ఉన్నత విద్యను అభ్యసించటానికి ఒక సంస్థను నెలకొల్పాలని. ప్రతిభావంతులు శిక్షణపొందటానికి విదేశంలో చదువుకునే అవకాశం అందచేయబడింది. వారు స్వదేశానికి రాగానే అడ్వాన్సుగా యిచ్చిన స్కాలర్‌షిప్ నిధిని వారివద్దనుండి తీసుకొనే వాయిదాల్లో రాబట్టుకునేవారు.

టాటా స్కాలర్‌షిప్పులతో చదువుకున్న వారిలో అనేకులు ఐ. సి. ఎస్. లో ఉత్తీర్ణులైనారు. ఈ సంస్థ వీర్పాటు చేయబడినప్పటి నుండి 500 పైచిలుకు ప్రతిభావంతులైన యువకులు విదేశంలోని ప్రఖ్యాత విశ్వవిద్యాయాల్లో ఉన్నతవిద్యను అభ్యసించారు. ప్రపంచ్యతకు అవసరమైన అర్హతను సంపాదించుకున్నారు.

జంసెట్‌జీ టాటాను సంస్మరించుకోవటం సజీవమైన, ఉత్కృష్టమైన దేశయోక్క ప్రతిపత్తిని చేరుకోవటానికి భారత్ ఆనుసధించిన పెరుగుదలను స్వయంగా వ్యక్తిచుకోవటమే. టాటా కంపెనీల ట్రస్టుల అధ్యక్షుడు శ్రీ జె.ఆర్.డి.టాటా మాటల్లో చెప్పాలంటే జంసెట్‌జీ టాటా ప్రతిభా విశేషాలు, కార్యకలాపాలు భారతదేశంయొక్క సౌభాగ్యం సమ్మిళితమై ఉన్నట్టు కనుపడుతున్నది. (నా ఫెన్)

చెరుకుపిప్పినుండి కాగితం ఉత్పత్తి

రాష్ట్రంలో మరి రెండు పేపర్ ఫ్యాక్టరీల స్థాపనకు అవకాశం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 7: నిరక్షరాస్యతా నిర్మూలనకై సాగుతున్న బృహత్తరఉద్యమంద్వారా జాతికి అత్యావశ్యక కాగితాన్ని, అధికంగా ఉత్పత్తిచేయాలని అపారమైన ఆటవీసంపదకల ఆంధ్రప్రదేశ్ సంకల్పించింది.

ఆంధ్రప్రదేశ్‌లో కాగితం ఉత్పత్తి పరిశ్రమాభివృద్ధిలో చెరుకుపిప్పి, గడ్డి, చిత్తు కాగితాలంటి కొత్త ముడిపదార్థాలు ఉపయోగించటంద్వారా ప్రత్యామ్నాయపరిశీలన అనుసరించవచ్చునని ప్రణాళికాసంఘం అభిప్రాయపడుతున్నట్టుగా రాష్ట్రప్రభుత్వ అధికార ప్రతినిధి నిన్న ఇక్కడ వివరించారు. రాష్ట్రంలో 17 చక్కెరఫ్యాక్టరీలు ఉన్నాయి.

రెండునుండి మూడుదాకా పేపర్ ఫ్యాక్టరీలకు సరిపడినంతగా చెరుకుపిప్పి లభించగలదు.

చెరుకుపిప్పినుండి కాగితం ఉత్పత్తికై బొధర్‌లో ఫ్యాక్టరిని నెలకొల్పేవిమిత్తం ఫ్రైవేట్ సంస్థకు లైసెన్స్ జారీచేసిన విషయం పాఠకులకు విదితమే. 9 కోట్ల రూపాయల ఖర్చుతో ఈ ఫ్యాక్టరీ నిర్మితం కానున్నది. కృష్ణాజిల్లా ఉయ్యూరులో ఒకటి, తూర్పుగోదావరిజిల్లాలో ఒకటి సంతు న రాష్ట్రంలో మరిరెండు పేపర్ ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి అస్కారం ఉన్నది.

రాష్ట్రంలో (నస్తుతం రెండు పేపర్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. సిర్పూర్, రాజమండ్రిలోని ఫ్యాక్టరీలు ఉత్పత్తి కొనసాగిస్తున్నాయి. రోజుకు 100 నుండి 120 టన్నులవేరకు ఉత్పత్తినాపటవంకల సిర్పూరుఫ్యాక్టరీ మన దేశంలో పెద్ద ఫ్యాక్టరీలలో ఒకటి.

రాష్ట్రంలో కాగితం ఉత్పత్తి 1957 లో 28,894 టన్నులుకాగా 1961 నాటికి 32,478 టన్నులకు పెరిగింది. దేశం మొత్తంమీద 1960-61 సంవత్సరంలో జరిగిన ఉత్పత్తి 3.43,205 టన్నులు. దేశం మొత్తం ఉత్పత్తిలో రాష్ట్ర ఉత్పత్తి 9,4 శాతంగా పేర్కొననబడి ఉన్నది.

సమితినుంచి నిష్క్రమణ

జకార్తా నిర్ణయానికి తిరుగులేదట

న్యూయార్కు, జనవరి 7: సమితిలో ఇండోనీషియా ప్రతినిధి శ్రీ ఎల్. ఎన్. పాలర్ నిన్న న్యూయార్కునుంచి జకార్తాకు బయలుదేరి వెళ్ళారు. సమితినుంచి ఇండోనీషియా నిష్క్రమణకు సంబంధించిన ప్రకటన అనంతరం మంతనాల నిమిత్తం తన్ను జకార్తా పిలిపించిందని ఆయన బయలు దేరబోయేముందు పత్రికా విలేకరులకు చెప్పారు.

అయితే ఇంతవరకు ఇండోనీషియా ప్రాతిపదికగా ఈ నిష్క్రమణ నిర్ణయాన్ని సమితికి అందజేయలేదు. కాని తమని త్వంలోనే జరుగుతుందని ఇండోనీషియా విదేశాంగమంత్రి డా. సుబాంద్రియో జకార్తాలో అన్నారు. ఎప్పుడు ఈపని జరిగేదిమాత్రం ఆయన చెప్పలేదు.

పోతే ఈ నిర్ణయానికి తిరుగులేదని ఇండోనీషియా అధ్యక్షుడు డా. సుకర్నో ఇండోనీషియాకు ప్రతినిధి ఒకరుగూడా ప్రకటించారు. జపాను తాలూకు కూడా వార్తాసంస్థ విలేఖరి జకార్తానుంచి పంపినవార్తలో డా. సుకర్నో అభిప్రాయం వెల్లడి చేయబడింది. జకార్తాలోని జపాను రాయబారి అధ్యక్షుడు డా. సుకర్నోను కలుసుకున్నప్పుడు, ఆయన ఆ రాయబారికి ఈ విషయం స్పష్టంచేసి చెప్పారట. ఈ నిర్ణయాన్ని ఇండోనీషియా ప్రజలంతా బలపరుస్తున్నట్టుగూడా ఆయన పేర్కొన్నారట.

అధ్యక్షుడు చేసిన ఈ నిర్ణయం తిరుగులేనిదని, ఆ నిర్ణయాన్ని మార్చేందుకు వీలు లేదని ఇండోనీషియా విదేశాంగశాఖకు చెందిన అధికారి ఒకరు వేడు పత్రికావిలేఖరులకు తెలియజేశారు.

ఇది ఇట్లావుండగా డా. సుకర్నో ఇండోనీషియాలో మార్చి పార్టీని నిషేధించారు. దీనివలన చాలామంది రాజకీయ వేత్తలకు దెబ్బ తగులుతున్నది. ఇట్లా దెబ్బతింటున్నవారిలో తృతీయ ఉపప్రధాని డా. చైర్యుసోలే, వాణిజ్యమంత్రి శ్రీ ఆరామ్‌సూలిక్‌లు వున్నారు. ఇంకా మరికొంతమంది మంత్రులకు కూడా ఈ నిషేధంవల్ల దెబ్బతగిలేటట్టు కన్పిస్తున్నవారి.

కేరళ ఎన్నికలలో సాధకబాధకాలు

కాంగ్రెస్‌కార్యవర్గం పరిశీలన

దుర్గాపూర్, జనవరి 6: కాంగ్రెస్ కార్యవర్గం కేరళ ఎన్నికలలో పార్టీ ఎదుర్కొనే సాధక బాధకాలను సేదు పరిశీలించింది.

ఇటీవల ఆ రాష్ట్రంలో సంభవించిన పరిస్థితులు పరిశీలించిన శ్రీ సాదిక్ అలీ, ఇక్కడి రాజకీయపరిస్థితిని వివరించారని, కాంగ్రెసుకు ఈ సారి శాసనసభలో మెజారిటీ లభించే అవకాశం వున్నదని ఆయన చెప్పారని తెలిసింది.

కాంగ్రెస్ అక్కడి ప్రతికూలవాతావరణలో దేనితోనూ పొత్తు పెట్టుకో వలసరాదని, దానంబటులతో రంగంలో నిలబడాలనీ కాంగ్రెస్ అధ్యక్షుడు పేర్కొన్నారు అభిప్రాయంతో శ్రీ సాదిక్‌అల్లీ ఏకీభవించారట.

శ్రీయుతులు కె. పి. నూరవప్పాయర్, వి. కె. కృష్ణమీనన్‌కూడా ఆ రాష్ట్రపరిస్థితిపై తమ అభిప్రాయాలు తెలిపారని, ఇద్దరూకూడా స్వాతంత్ర్యంగా శ్రీ సాదిక్‌అల్లీ అభిప్రాయాలతో ఏకీభవించారని తెలిసింది.

తర్వాత జరిగిన చర్చలో కొంతమంది చర్చయిన కేరళలో ఎన్నికల ప్రచారానికి కేంద్ర నాయకులు ఎక్కువమంది వెళ్ళాలని, ముఖ్యంగా ఇటీవలి ప్రతివాద కమ్యూనిస్టుల అరెస్టుల గురించి ప్రజలకు వివరం చేయవలసివున్నదనీ అన్నారట.

దుర్గాపూర్ కాంగ్రెస్ అయినతర్వాత తాము కేరళ వెళతారనీ దరిమిలాను ఎన్నికలకు అభ్యర్థులను ఖరారుచేయటం జరుగుతుందనీ శ్రీ కామరాజ్ పత్రికలవారికి తెలిపారు. కేరళ శాసనసభలోని అన్ని స్థానాలకూ అభ్యర్థులను పెడతామని కార్యదర్శి మానియన్ అన్నారు.

కేరళకు సంబంధించిన విషయాలనీ చర్చించేందుకు కేంద్ర పార్లమెంటరీబోర్డు ఢిల్లీలో నెలాఖరున సమావేశం కావచ్చు.

రాత్రి కార్యవర్గ సమావేశానంతరం శ్రీ కామరాజ్ మళ్ళీ శ్రీయుతులు మారవన్ నాయర్, కృష్ణమీనన్‌లతో కేరళ ఎన్నికలకు సంబంధించిన విషయాలను చర్చించారు; శ్రీయుతులు అతుల్య ఘోష్, నంజీ రెడ్డి, బిజూ పట్నాయక్ కూడా పాల్గొన్నారు.

అస్సాంలో నేపాలీ శాస్త్రి పర్యటన

దుర్గాపూర్, జనవరి 7: (ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి బహుశా వచ్చేనెలలో అస్సాంలోను, సిద్ధపైతే నేపాలీలను పర్యటించవచ్చునని రూఢిగా తెలుస్తున్నది.

ఈ విషయమై తాను ప్రధానమంత్రితో మాట్లాడ బోతున్నట్లు అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా వేదుశర్మతెలియజేశారు.

ఫిబ్రవరి చివరలోగాని, లేక మార్చి మొదట్లోగాని ప్రధాని ఈ పర్యటనకు పూనుకోవచ్చునని అయన అన్నారు.

ప్రధానితో శ్రీ చాలిహా నాగాన్యాయ్ స్వయపాలనను గూర్చికూడా చర్చిస్తారు. నాగా సమస్య పరిష్కారం అయ్యే అవకాశాలు బాగా కన్పిస్తున్నట్లు ఆయన తమ అభిప్రాయంగా పేర్కొన్నారు.

కొంతకాలంగా ప్రతిపాదనను పరిశీలించడానికి అజ్ఞాత నాగానాయకులు ఆమోదించారని, తిరిగి ఈ మంతనాలు ఈ నెల మూడో వారంలో ప్రారంభం కావచ్చునని శ్రీ ఛాలిహా చెప్పారు.

గుంటూరు మీదుగా మెయిల్ రైళ్లమళ్లింపు

రైల్వేబోర్డుఆలోచనలోవున్నట్లుకృపాల్ సింగ్ వెల్లడి

మద్రాస్, జనవరి 6: తూర్పుకోస్తా ఎక్స్‌ప్రెస్, మెయిల్ రైళ్ళను తెనాలి-గుంటూరు-విజయవాడల మీదుగామళ్ళించి నడిపే విషయం ఆలోచనలో వున్నట్లురైల్వేబోర్డు(రవాణా) సభ్యుడు శ్రీ కృపాల్ సింగ్ చెప్పారు.

నిన్న నగరములోని వాణిజ్యసంఘాలు, వర్తక ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ఢిల్లీ-మద్రాస్ సదరన్ ఎక్స్‌ప్రెస్‌ను కాజీపేట-హైదరాబాద్-మర్యాల లింకుద్వారా వేసి మద్రాస్-ఢిల్లీ హైదరాబాద్-ఢిల్లీ సదరన్ ఎక్స్‌ప్రెస్‌గా మార్చాలని రైల్వేబోర్డు ఆలోచిస్తున్నట్లు శ్రీ కృపాల్‌సింగ్ తెలియజేశారు.

ఇదిముందు సబర్బన్, నగరాంతర్భాగ రైల్వేల అభివృద్ధి రాష్ట్రప్రభుత్వాలు, స్థానిక సంస్థలబాధ్యత కాగలదని ఆయన చెప్పారు.

✻ దినఫలం ✻

8-1-1965 శుక్రవారం
[శక సం॥ 1886 పౌష మాసం 18]

మేషం:
(అశ్వి, భర,కృ,1పా)
వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఆగకుండుటకు లేకుండా జరిగిపోతాయి. ఉద్యోగంలో మీరు చేయవలసిన ముఖ్యమైన నిర్ణయాలు చేయడానికి తగినసమయం. స్థిరాస్తి వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. అశ్విని నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం:
(కృ2, 3, 4 పా, రోహి, మృ 1, 2 పా)
భాగస్వాములతో యేర్పడిన భేదాభిప్రాయాలు తొలగిపోగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. శుభకార్యాల విషయంలో మీ ఆలోచనలకు తగిన సంఘటనలు జరుగుతాయి. కృత్తికానక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

మిథునం:
(మృ 3, 4 పా, ఆర్ద్ర పున,1, 2, 3 పా)
అధికారులవలన జరిగవలసిన వ్యవహారాలు కొంచెం ఆలస్యం కావడంవలన మీ కార్యక్రమాల్లో మార్పులు రావచ్చును. ఆర్థిక వ్యవహారాలు యిదివరకటికంటే బాగా ఉంటాయి. కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా పూర్తవుతాయి. పునర్వసూ నక్షత్ర జాతకులకు మాత్రం అంతా బాగా ఉండకపోవచ్చును.

కర్కాటకం:
(పున 4 పా, పుష్య, అశ్లే)
ఈ దినంకూడా అనుకూలంగా ఉంటుందని అశించడానికి ఆవకాశంలేదు. వృత్తిలో సాటివారితో భేదాభిప్రాయాలు రావచ్చును. డబ్బుకు సంబంధించిన వాగ్దానాలు చేయడం మంచిదికాదు. ఆరోగ్యవిషయంలో జాగ్రత్త అవసరం. అశ్లేషా నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది.

సింహం:
(మఘ, పుబ్బ, ఉత్తర 1 పా)
వృత్తివ్యాపారాల్లో సామాన్యమైన పనులకూడా విశేషమైన ప్రయత్నం చేయవలసి వస్తుంది. భారీఎత్తునచేసే వ్యాపారాలు వాయిదావేయడం మంచిది. కుటుంబ వ్యవహారాల్లో అవసరమైన వ్యయం జరుగుతుంది. మఘానక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య:
(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త, 1,2 పా)
వృత్తివ్యాపారాల్లో పరిణతం తక్కువైనా చేతినిండా పనిమాత్రం ఉంటుంది. రాజకీయమైన వ్యవహారాల్లో తాత్కాలికంగా ప్రతిష్టాభంగే పైచేయికావచ్చును. (ప్రయాణాల్లో మీ తాలూకు వస్తువులు పోయే సూచనలు వున్నాయి. చిత్తానక్షత్రజాతకులు జాగ్రత్తగా ఉండటం మిక్కిలి అవసరం.

తుల:
(చి 3, 4

సామ్యవాద లక్ష్యసాధనకు సమైక్యత అత్యవసరం

సుబ్బాపూర్ కాంగ్రెస్‌మహాసభలో పదారావిష్కరణ

జరుపుతూ శ్రీ కామరాజ్ ఉద్బోధ

దుర్గాపూర్, జనవరి 7:

మన దేశంలో ప్రజాస్వామ్య సామ్యవాద సమాజసంస్థాపన మనే నెమ్రూగా ఆశయ సాధనకై సమైక్యం కావలసిందిగా ప్రజలకు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ మహాసభల ప్రాంగణంలో త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరిస్తూ, ప్రజల స్థితిగతులను మెరుగుపరచడానికి, ప్రపంచంలో శాంతి, సామరస్యాలను నెలకొల్పడానికి జవహర్‌లాల్ నెహ్రూ నిర్విరామంగా కృషిచేశారని శ్రీ కామరాజ్ అన్నారు. నెహ్రూ నేడు మనమధ్య లేకపోయినా, మహోదాత్తమైన ఆయన ఆదర్శాలు ప్రజలకు మార్గదర్శకం కాగలవని శ్రీ కామరాజ్ అన్నారు.

"జవహర్ జ్యోతిని భారతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులైన శ్రీ పూలజీ సింగ్ ఆజాద్‌నుండి అందుకొని పతాకధ్వజం సరసన ప్రత్యేకంగా నిర్మించిన వేదికపై ప్రతిష్ఠించారు.

"నెహ్రూ అనయాయ సాఫల్యానికై సంఘటితులై కృషిజరపవలసే భారత యువజనుల దృఢసంకల్పానికి" నిదర్శనమైన ఈ జ్యోతి కాంగ్రెస్ మహాసభలకాలంలో అనేకసార్లు జ్వలిస్తూనే వుంటుంది.

"జవహర్‌జ్యోతి" భారత ప్రజలందరి హృదయాలలో చిరస్థాయిగా వెలుగొందుతూనే ఉండగలదని శ్రీ కామరాజ్ అన్నారు.

తెలుపు, నీలం కలిగిన యూనిఫారం తెలుపు, నీలంరంగు యూనిఫారం ధరించిన సేవాదళ కార్యకర్తలు కాంగ్రెస్ అధ్యక్షునికి గౌరవవందనం సమర్పించారు. "జవహర్ చిరస్థాయిగా వెలుగొందుతూనే ఉండుగాక", "పండిత నెహ్రూ అమరజీవి" అని సేవాదళం సభ్యులు నినాదాలు చేశారు.

ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి కాంగ్రెస్ కార్యవర్గసభ్యులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పెక్కుమంది ప్రతినిధులు "వందే మాతరం" జాతీయగీతం ఆలాపనలో పాల్గొన్నారు.

"జవహర్ జ్యోతి"ని జీవుకారుపై ఉంచి, ఉత్తరప్రదేశ్, బీహార్, అస్సామ్‌రాష్ట్రాలలోని కీలక ప్రాంతాలమీదుగా దుర్గాపూర్‌కు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకొనివచ్చారు. ఈ మహాసభల అనంతరం పశ్చిమబెంగాల్, కేరళ, మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, జమ్మూ, కాశ్మీర్ మొదలైన ప్రాంతాలన్నిటికీ జవహర్ జ్యోతిని తీసుకొనివెళ్లి వచ్చే మేనెల 27 నాటికి ఢిల్లీకి చేరుస్తారు. అనంతరం ఈ జ్యోతి మొత్తంమీద 12 వేల మైళ్ల దూరం పయనిస్తుంది.

హెచ్. ఎఫ్-24 కు ఇంజన్ సమస్య

ప్రభుత్వంచేసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, జన 7: హెచ్ ఎఫ్-24 రకం విమానానికి తగిన ఇంజన్‌నుంచి, నిర్ణయించేందుకుగాను కేంద్రప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించినట్లు తెలుస్తున్నది.

ఎవ్వడు ఈ సంఘంవారు ఆరోప్ రివిట్లిక్ ఇంజన్లను, బ్రిటిష్ రోల్స్‌రాయిస్ ఇంజన్లను బ్రిస్టల్ పిల్లీ ఇంజన్లను పరిశీలన చేస్తున్నారు.

హెచ్ ఎఫ్-24 విమానానికి ఇంజన్ నిర్ణయం విషయంలో అలస్యం జరుగుతున్నందుకు హిందూస్తాన్ ఏరోనాటిక్ కంపెనీ ఉన్నత నిర్వాహకులు అందోళన చెందుతున్నట్లు తెలుస్తున్నది.

ధనుష్కోటి తుఫాన్ బాధితులకు సహాయం

యం. జి. ఆర్. చే లక్ష రూపాయలు విరాళం

మద్రాస్, జనవరి 7: ప్రముఖ సినిమా నటుడు శ్రీ యం. జి. రామచంద్రన్ ధనుష్కోటి తుఫాను బాధితులకు సహాయార్థము లక్ష రూపాయలు విరాళము ఇస్తాదలచినట్లు నేడు పత్రికా ప్రతినిధులతో చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటనముండు తిరిగిరాగానే వారికి ఈ మొత్తమును అందచేయనున్నట్లు తెలియచేశారు.

వరద దెబ్బతిన్న ప్రాంతాలో పర్యటించదలచుకున్నట్లు కూడా ఆయన చెప్పారు. అవసరమైతే మరికొంత సహాయంచేస్తానని శ్రీ యం. జి. ఆర్. చెప్పారు.

బొంబాయి, జనవరి 7: దేశంయొక్క పారిశ్రామికాభివృద్ధికిగాను టెంపెస్ట్ జీతాలు చేసిన సేవలను గుర్తిస్తూ, తంతియాపాలాశాలవారు జారీచేసిన 15 పైసల తపాలబిళ్ల నేడు జారీ చేయబడింది. కవర్లుగూడా జారీ అయినాయి.

జమ్మూ-కాశ్మీరు మాజీ ముఖ్యమంత్రి బక్షీగులాంమహమద్ న్యూఢిల్లీకి జనవరి 3 ఉదయం వచ్చినప్పుడు స్వాగత దృశ్యం.

కరాచీ కల్లోలాలలో మృతుల సంఖ్య 20-కి పెరుగుదల

దర్యాప్తునకు ఆయూబ్ ఆదేశం: కర్ఫ్యూ కొనసాగింపు

కరాచీ, జనవరి 7: కరాచీలోను, పరిసర ప్రాంతాలోను చెలరేగిన కల్లోలాలలో గాయపడిన మరి ఇద్దరు ఆసుపత్రిలో మరణించడంతో మృతులసంఖ్య 20 కి పెరిగింది. క్షతగాత్రులసంఖ్య 150 కి పెరిగింది.

నిన్నటిరోజుమాత్రం ఒకరికి కత్తిపోట్లు దుండగులు ఇళ్లకుల్లో సంఘటనలు సంభవించలేదని అధికార ప్రకటన పేర్కొంటున్నది.

గత మూడురోజులు చెలరేగిన కల్లోలాలను పురస్కరించుకొని పోలీసులు ఆరెస్టు చేసిన వారిలో అధికారపక్షమైన ముస్లిమ్‌లీగ్ కరాచీ శాఖ సంయుక్త కార్యదర్శి సయ్యద్ అలీకాజర్ కూడా ఉన్నారు.

దౌర్జన్య సంఘటనలపై దర్యాప్తు జరపవలసిందనీ, బాధితుల సహాయార్థం చర్యలు గైకొనవలసిందని అధికారులను అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఆదేశించారు.

కల్లోలితప్రాంతాలైన కియాకతాబాదే, నాజిమాబాద్, గోలిమార్ ప్రదేశాలలో కర్ఫ్యూను రెండుగంటలపాటు సడలించారు. ఈ ప్రాంతాలలో కర్ఫ్యూ రాత్రి 9 గంటలనుండిఉదయం 7 గంటలవరకు అమలులో ఉంటుంది.

బీతావాహులైన వేలాది ప్రజలు గుప్పిటలో ప్రాణాలు పెట్టుకొనే మొన్నరాత్రి గడిపివేట్టు తెలుస్తున్నది. పెక్కుకుటుంబాలవారు నగరంలోని సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు.

కల్లోలిత ప్రాంతాలలో నివసించే ప్రజలలో భారతదేశంనుండి వచ్చిన శరణార్థులే ఎక్కువ మంది ఉన్నారు. వారిలో అధికభాగం ఇటీవల అధ్యక్ష ఎన్నికలలో ప్రతిపక్షాల సంఘటన అభ్యర్థి అయిన మిస్ ఫాతిమాజిన్నానే బలపరిచినట్లు తెలుస్తున్నది.

భయానక దృశ్యాలు

కల్లోలిత ప్రాంతాలను సందర్శించిన ప్రతిపక్షాల నాయకులిద్దరు ఆ భయానక దృశ్యాలను నమగ్రంగా వరిస్తూ వారుచేసిన ప్రకటనలో ఇలా పేర్కొన్నారు: అసంఖ్యాకమైన గృహాలు, గుడిసెలు భస్మమైనాయి. నివాస గృహాలను, దుకాణాలను దోచుకొన్నారు. తలుపులు, కిటికీలు, గృహోపకరణాలు ధ్వంసమైనాయి. గోడలమీది, వస్త్రాలమీద పెట్రోలు చిందిన మరకలున్నాయి. మృతులు, క్షతగాత్రుల సంఖ్య అధికమౌతున్నది.

"మిస్ ఫాతిమా జిన్నాకు వోటుచేయదన్నిచోట్లనుండి పురస్కరించుకొని శాంతియుతులైన ఆరాయక ప్రజలపై గుండా ముఠాలు అత్యాచారాలకు పూనుకొని ప్రాణహాని, ఆస్తినష్టం కలిగించారు. ప్రతిచోట సాయుధముఠాలుకార్లు, ట్రక్కులలో వచ్చి దాడులపై దిగుమకుపడగా, నిరోధించడానికి పోలీసులుచేసినదేమీలేదు. పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ పుత్రుడైన గౌహార్ అయూబ్ ఈ దౌర్జన్యకాండలకు వ్యయంగా వాయకత్వం వహించినట్టు పదేపదే వినవస్తున్నది. శాంతిధ్రతలను నెలకొల్పడం, ఈకల్లోలాలపై పైకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించడం ప్రభుత్వకర్తవ్యం" అని వారు విజ్ఞప్తి చేసారు.

కల్లోలితప్రాంతాలను స్వయంగా సందర్శించిన మిస్‌ఫాతిమా జిన్నాకూడా కల్లోలాలపై న్యాయవిచారణ జరిపించ వలసిందిగా కోరారు.

సిబ్బందిలో పలువురు కల్లోలాల ఫలితంగా పనికి హాజరుకానందున కరాచీలోని పెక్కు పత్రికలు నిన్నటి సంచికలలో పేజీలసంఖ్యను పూర్తిగా తగ్గించాయి.

కల్లోలాల బాధితుల సహాయార్థం ఉదారంగా విరాళా లివ్వవలసిందిగా ప్రజలకు ప్రతిపక్ష నాయకులలో ఒకరైన జనరల్ అక్బర్ ఖాన్ విజ్ఞప్తిచేసారు.

పాకిస్తాను అధ్యక్షుడుగా తిరిగి అయూబ్ ఖాన్ ఎన్నికైన సందర్భంగా అధికార పక్షం వారు జరిపిన "విజయోత్సవాలు" ఊరేగింపులే కొట్లాటలకు కారణమని ప్రభుత్వానికి ఎవ్వడూ అనుకూలంగానే ఉంటూవచ్చిన "కరాచీ మార్నింగ్‌న్యూస్" పేర్కొన్న వ్యాఖ్యానించింది. కరాచీ, పైనికడలా గస్తీ కొంతకాలంపాటు కొనసాగించడం అవసరమని ఆ పత్రిక సూచించింది.

ఆర్థిక విధాన సూత్రాలు

ప్రజాభిప్రాయం పరిశీలించ గలమని టి. టి. కె. వెల్లడి

దుర్గాపూర్, జనవరి 7: నేడు కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానంతరం ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం చతుర్థ ప్రణాళికకు తుదిరూపు మిచ్చేలోగా ఆర్థిక విధాన తీర్మాన సూత్రాలపై ప్రజాభిప్రాయాన్ని పరిశీలించ గలదన్నారు.

ప్రజా స్వామ్యం, సామ్యవాదం స్థాపనపై భువనేశ్వర్ కాంగ్రెస్ ఆమోదించిన తీర్మానం అమలుగురించి కార్యవర్గచర్చలలో అభిప్రాయ భేదాలు వచ్చినవా? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ తనకు సంబంధించినంతవరకు శాయశక్తులా తీర్మానాన్ని అమలు పరచినానన్నారు. వారసత్వపన్నును తేలడిన మార్పులను ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు.

సెనెట్ సభ్యత్వానికి బండారనాయకే రాజీనామా

కొలంబో, జనవరి 7: సింహళప్రధాని శ్రీమతి బండారనాయకే సెనెట్‌లో తమ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. దిగువసభకు పోటీ చేయడానికి వీలుగా ఆమె ఈ పని చేశారు.

దేశంలో రు 1000కోట్ల గుప్తధనం చెలామణి

అవినీతికి ధరల పెరుగుదలకు కారణం

న్యూఢిల్లీ, జనవరి 7: దేశంలో లెక్కకు రాని గుప్తధనం విపరీతంగా వున్నందున ధరలు పెరగడం, ఇతర అవినీతి పద్ధతులువంటి దుర్నటనాలు కనిపిస్తున్నాయని సంయుక్త సదాచారసమితి పరిశీలనవర్గం ఒక పత్రంలో తెలిపింది.

ప్రముఖ ఆర్థికవేత్తలు, బ్యాంకర్లు, పారిశ్రామికవేత్తలు, ఆదాయపుపన్ను నిపుణులతో సంప్రతింపులు జరిపాక ఈ పత్రాన్ని తయారు చేశారు. ఈ గుప్తధనంవల్లనే ఉత్పత్తికి దోహదమివ్వని విల్లలు, సరుకు దాచివేత, లాభాలు ఈ దొంగలెక్కకు రప్పించడం, తత్ఫలితంగా జీతాలపై ఆధారపడినవారికి నష్టంకలగడం సంభవిస్తున్నదని ఈ పత్రంలో వివరించారు.

దేశంలో ప్రస్తుతం సుమారు వేయికోట్ల రూపాయలవరకు ఈ గుప్తధనం చెలామణిలో వున్నట్టు అంచనావేశారు.

పన్ను ఎగవేతద్వారా ఈ దొంగడబ్బు పెరుగుతోందని బంగారం, ఆభరణాలు, విలువయిన రాళ్లు రూపంలో ఇది మూలుగుతూ ప్రయోజనంలేకుండా పోతోందని సూచించారు.

హైదరాబాద్‌కు మద్రాస్ శాసనసభాపతి రాక

హైదరాబాద్, జనవరి 7: మద్రాస్ శాసనమండలి అధ్యక్షుడు శ్రీ మాణిక్యవేలు నాయకర్, సభాపతి శ్రీ చల్ల పాండ్యన్, ఉప సభాపతి శ్రీ పార్థసారథిగారలు బొంబాయిలో జరుగనున్న అఖిలభారత శాసనసభ, శాసన మండలి అధ్యక్ష ఉపాధ్యక్షుల సభకు వెడుతూ మద్రాస్‌నుంచివచ్చి శాసనసభపై అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి గార్లను కలుసుకున్నారు.

శాసనమండలి అధ్యక్షులు, సభాపతి వీరి గౌరవార్థము జాబ్లీహాల్లో నేటి మధ్యాహ్నం విందుచేశారు. ఉభయ శాసనసభలను, సలార్ జంగ్ మ్యూజియం, చార్మినార్ మున్నగు ప్రాంతాలను వీరు దర్శించారు. సాయంత్రం ఔరంగాబాద్ వీరంతా వెళ్లారు.

థియేటరు ఆర్టులో డిప్లమా తరగతి

హైదరాబాద్, జనవరి 7: ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం ఆధ్వర్యాన జనవరి 20 నుండి నాట్య విద్యాలయం థియేటరు ఆర్టులో డిప్లమా తరగతిని నిర్వహిస్తారు. దరఖాస్తులు పంపుకొనుటకు జనవరి 15 ఆఖరు తేదీయని నాట్య విద్యాలయం గౌరవ డైరెక్టరు శ్రీ ఎ. ఆర్. కృష్ణ ప్రకటిస్తున్నారు.

రాజ్యసభకు ఎన్నిక

మద్రాస్, జన 6: మద్రాస్ శాసనసభ నుండి రాజ్యసభకు జరిగే ఎన్నికకు శ్రీమతి ఎలిజా రాజగోపాలన్, శ్రీ యస్. ఇ. రఘునాథన్ (కాంగ్రెసు) నామినేషను పత్రాలు దాఖలు చేశారు. శ్రీ జి. రాజగోపాలన్ మృతి వలన ఈ ఉపఎన్నిక అవసరం కలిగింది. నామినేషనుల పరిశీలన జనవరి 8 న జరుగుతుంది.

ప్రణాళికా విధానాలు మారితే తప్ప పదార్థాలకొరత తీరదు

తెన్నేటి విశ్వనాథం సూచనలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5: దేశములో పదార్థాలకొరత తగ్గడానికి, అధిక ధరలు తగ్గడానికి ప్రణాళికా విధానాలు మారాలని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు తెలియ జేస్తున్నారు.

శ్రీ విశ్వనాథం ఇలా చెబుతున్నారు: "ప్రణాళికా రచనకు కొన్ని సూత్రాలు పాత అనుభవాన్నిబట్టి కొత్తగా అవలంబించడము అవసరం. (1) ఈ ప్రణాళికలు భారతదేశములో 80-85 శాతము సామాన్య జనుల దృష్టిలో పెట్టుకొని పునఃపరిశీలన చేయాలి. లోగడ ప్రణాళికలు యుద్ధసమయంలో అప్పటి పెట్టుబడిదారీ విధానాన్ని బలపరచడము కోసము పునాదులువేసిన ప్రణాళికలు పైనవే ఆధారముచేసుకొని మన మూడు ప్రణాళికలు ఖర్చుట్లో గడిచినవి. అందుచేతనే ఈ రోజున మహాలానోబిస్‌సంఘంవారు ప్రణాళికలయొక్క లాభము 23 కుటుంబాలకు మాత్రమే ముఖ్యంగా పెట్టి పట్టణ వాసిల్లో పైనున్న ఏకోద్దిమందికో మాత్రము కలిగింది అనాయవలసివచ్చింది. అందుచేత ఈ పద్ధతి మారాలి. అది మొదటిసూత్రము దేశానికి పారిశ్రామిక అభివృద్ధి అయితే మందిది అన్న సూత్రము ఆధారము చేసుకొని పెట్టుబడి దారులు ఆటువంటి విధానాన్ని మనపెద్దలందరి మనస్సులలో ఇంకికలజేశారు, దీనికి నిరుగుడు మహాత్మాగాంధీగారు చెప్పిన గ్రామసౌభాగ్య ప్రణాళికలు. దానికి దీనికి రాజీపడ్డతులు ఎన్నాళ్లు అయితే జరుగుతాయో అన్నాళ్లు దేశములో కొద్దిమందికే మనము అప్పులుచేసి తెచ్చినధనము చెందుతుంది."

"ఒకఋషి పూర్వము అడిగాడు: "కృషి తాస్వాపరమం జగాను" మేము చేసినటువంటి ఈ యజ్ఞముయొక్క పరమమైన ఫలితము ఎవరికి చెందిం దయ్యాఅని ఎదో ఒక సందర్భములో అడిగాడు. అదే ఇప్పుడు ప్రజలంతా అడుగుతున్నది. అయితే పెద్ద పెట్టుబడి పరిశ్రమదారులకే లాభము వెళ్లకపోయినట్లయితే రాజ్యాధికారములోవున్న పార్టీవారికి శాశ్వత పదప్రాప్తి సిద్ధించదనే భయంచేత ఈ రాజీలన్ని జరుగుతున్నాయి. వీరు గాంధీగారిలో నమ్మకము పుంచుకున్నట్లయితే అట్టిభయము అక్కడ లేదు. ఇది మనోదృష్టిలో మార్పురావాలి. (2) లేకుకు అర్థికాభివృద్ధి ఎంత పెరిగిందన్న దృష్టిలోనే ఇవ్వబడిన ప్రణాళికా నిర్వహణ నడుస్తున్నది. అనగా ధనము ఎంత ఖర్చుపెట్టాము. అన్నటువంటి దృష్టిన్నీ ఇంతధనము ఖర్చుపెడితే అంతఫలము రాదా అనే ఊహా ఇంతవరకు ప్రభుత్వాన్ని ప్రణాళికా సంఘంవారిని ఆవహించివున్నాయి.

ఒకసెంటు విత్తులువేసి నట్లయితే పది పెంట్లు వంటమన్నందని ఊహించిన మోస్తరుగా ధనము ఇంత పెట్టుబడిపెడితే ఇంత అభ్యుదయము జరుగుతుందన్న లెఖ్ఖింద ఊహించడమే జరిగి ఖర్చుపెట్టడమే జరుగుతోందిగాని పెట్టుబడికి తగినవని, పనికితగిన గుణముకలుగుతున్నాయా, లేదాఅన్న విషయాలు ఆలోచన నిన్న, మొన్నటివరకు కూడా మన వాళ్లకు కలుగలేదు. ఇప్పుడు అది తీవ్రముగా కలగాలి. ప్రతి రూపాయికీగూడా రూపాయి గుణము వచ్చిందా లేదా అన్నది చూచుకోవాలి. ఇందుకుగాను నా సూచన ఇది:

"ప్రతి రాష్ట్రములోనుగూడా, అల్లాగే కేంద్రములోగూడా, రెండు విధములైన ఉప సంఘాలు ఏర్పాటుకావాలి. ఒకటి సాంకేతిక నిపుణులతోకూడిన సంఘాన్ని ప్రభుత్వము వారు నియమించాలి. వారు అర్థికముగా ఎంత అభివృద్ధి సాధింపబడుతున్నదీ పర్యవేక్షణ చేయాలి. రెండవ ఉపసంఘం రాష్ట్రాలలో ముఖ్యమంత్రి, ప్రతిపక్షనాయకులతో మాత్రమే ఏర్పాటుగావాలి. వీరు సాంఘికముగా, రాజకీయంగా ప్రణాళికా ప్రగతి ఎలా గున్నదీ విమర్శ చేయాలి. ఈ రెండు సంఘాలుకూడా ప్రతి వారము నెలకు ఒకసారు కలిసి నివేదికలను ప్రభుత్వానికి ప్రణాళికా సంఘాలవారికి ఇవ్వడమేగాక పత్రికలలోగూడా అచ్చువేయాలి. అప్పుడు ప్రజలకు వున్న ఊహాలుగూడా ప్రభుత్వానికి, ప్రణాళికా సంఘాలవారికి తెలుగు కునేందుకు అవకాశము నస్తుంది. కేంద్రములో అల్లాగునే ప్రధాన మంత్రి ప్రతిపక్షనాయకులు కలిసి రాజకీయ నిమర్శనానంఘంగాను, సాంకేతికులతో ఏర్పాటు అయింది. సాంకేతికసంఘంగాను ఏర్పాటుగావాలి. వీరుగూడా వారియొక్క వివేదికను ప్రతివారులుగు నెలకు ప్రకటించాలి.

ప్రభుత్వానికి చేతికి కావలసినధనము, అప్పులు చేయడము మాట అలా అట్టిపెట్టి రెండు విధములుగా ఏర్పాటుచేసుకోవాలి. (1) సమ్మిళ (2) సంకలాలు మొదలైనవి. బహుప్రజలు ఉపయోగమయ్యే మిస్తరుగా విధింపులు, మార్పులు, చేర్పులు, కూర్పులు కావాలి. రెండవది దేశములో చలామణిద్రవ్యము నాశనమునగాని, నోట్లమూలముగాని అయ్యే దాని ప్రాముఖ్యత ప్రజాదృష్టిని విధంగా దానిని మారుస్తూవుండాలి ఇదివరకు ప్రణాళికాసంఘంవారుగాని, ప్రభుత్వమువారు గాని గ్రహించలేదు. లేక గ్రహించి తప్పువారు తిరస్కారగదాయని పూరుకున్నారేమో. అయితే ప్రణాళికలు జయప్రదముగావాలంటే, ప్రజా బాహుళ్యానికి ఉపయోగముగా వాలంటే, త్రాసుకు రెండుత్రాడులు సమముగా తూగేలాగ ఎల్లాగుచేస్తామో ఈ విధానాలు సమముగా తూగేలాగు చేయాలి. దీనికి ముఖ్యంగా రిజర్వుబ్యాంకు డైరెక్టర్లలోను, సలహా సంఘాలోను పెద్ద పెట్టుబడిదార్ల ప్రాముఖ్యము ప్రక్కకు తప్పించాలి.

"అహరదినములోగ్గా స్వయం సమృద్ధముగా పుండడము అనదమని ఇప్పటికైనా ప్రణాళికా సలహాసంఘం వారు గ్రహించినందుకు సంతోషమునాని పాతపద్ధతులపైనే ధనము వ్యయం చేయదలచుకుంటే డబ్బు దండుగ అవడమే అవుతుంది. ఫలితము తక్కువ అవుతుంది. ఉదాహరణకు ఇప్పుడు చెరువుల మరమ్మతులు వంతువారీగా చేస్తామని గ్రంథాల్లో ఒక విధానాన్ని ప్రభుత్వమువారు పెట్టారు. అది చేసినప్పటికీ కొంతలాభము అవుతేమోగాని అది జరగడంలేదు. ఎంతమంది శాసనసభ్యులున్నారో అంతమందికి వారివారి నియోజకవర్గాలలో చిన్న నీటివనరుల విషయమై సంపూర్ణమైన బాధ్యత వప్పజెప్పాలి. సాంకేతిక ఉద్యోగులకు సంబంధము ఏర్పరచాలి. రెండేళ్లు ఈ విధంగా ఇంతమంది శాసనసభ్యులు, ఉద్యోగులు గూడా ఖర్చుమైన ప్రమేయాలు అక్కరలేకపోటుపడితే మనము స్వయంసమృద్ధి అనే లక్ష్యానికి దగ్గరగా వుండగలుగుతాము.

"ప్రస్తుతము ఒకవాడు బియ్యానికి మంగోనాడు వప్పలకు, ఇంకొకవాడు సరుకుకు కొరతలు వస్తున్నాయి. దేశములో కొరతగావండే సరుకులకు ఎంతవరకు కొరతవుందో అంత మేరకు దిగుమతులు చేస్తూనే వున్నాం. పరిస్థితులలో కొరత రావడానికి అగత్యమేమీ వుంది. దీనికి కారణము సమృద్ధిగా బ్యాంకులలోవుంచిన డబ్బును, డబ్బున్న వారిచేతిలోనే ఆ పేరు ఈ పేరుచెప్పి చేయిస్తూ వుండడము వారు బజార్లను వారి చేతుల్లో పెట్టుకొని నడిపిస్తూ వుండడము అందులో పెద్దవారు. నిపుణులైనటువంటివారు ప్రతిలక్ష్యంలోను ముఖ్యంగా మనరాష్ట్రములోను ముఖ్యఅధికారులను తమచేతుల్లో అనగా తాను చెప్పినటువంటి అభిప్రాయంలోకే ప్రజాస్వామ్యానికి ఉపయోగము అయినట్లు భ్రమకలిగించి అమలు చేయించడము జరుగుతోంది.

ఉదాహరణకు ఈ రాష్ట్రంలో మూడు నాలుగు సర్వాయములు ప్రభుత్వమువారు నిర్ణయించిన ధరలను పెంచడము జరిగింది. ప్రతిసారి కూడా వల్లజరిగి ధర ఏది అయితే వున్నదో దానిని ప్రభుత్వము నిర్ణయించిన ధరకింద ప్రకటించారు. ఒకసారి బజారులో కిలో రు 2¾ లను నూనె దొరుకుతూవుంటే రు 3 లు నిర్ణయించారు. ఈ విధానాలు మారి పెట్టుబడిదారు చేతుల్లోంచి ప్రభుత్వాలు తప్పుకుంటే తప్ప కొరతలు తగ్గకపోవడమే గాకుండా హెచ్చు అవడానికే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలి."

ఉచితము: ఉచితము

చిన్న రైతులకు ప్రత్యేక సహాయం

(1-వ పేజీ తరువాయి)

టున్నది: "ఈరెండు కర్తవ్యాలను సమన్వయపరచి చెయ్యాలి. ఏక కాలంలో ఒకదాని సరసనొకదానిని అమలుజరపాలి. అందుకొరకై అన్నివర్గాల ప్రజలు అనుదిన సందిగ్ధాలను సంపాదించుకొనే నియమిత్తం, పార్టీవి విశాలము సత్వరమే తగు కార్యక్రమాన్ని రూపొందించుకోవాలి.

"దేశంలో యువజనులకు లక్ష్యశుద్ధి కలిగించి దేశం అభివృద్ధికృషిలో వారు పాల్గొనేట్టుగా చేయాలి. వారి అపారశక్తిని సరియైన మార్గంలోపెట్టి సక్రమంగా వినియోగించుకోవలసి ఉన్నది. ఈలక్ష్యాన్ని సాధించడానికి యువజనులకై ఉద్దేశించిన సమగ్రమైన కార్యక్రమం అవసరం.

"కర్తవ్యములతో సన్నిహిత సంబంధాలుఅత్యంత ప్రధానం. ఇతోధిక వ్యవసాయోత్పత్తి, ప్రత్యేకించి ఆహారధాన్యాల ఉత్పత్తికి సంబంధించి సంతవరకు కర్తవ్యములకు ఎంతో తోడ్పడుచున్నాం. తాము పండించిన ఆహారధాన్యాలలో తమ అవసరాలకు పైబడిన నిల్వలను సమాజానికి అందుబాటులోకి కొనిరావడం జాతి శ్రేయస్సు దృష్ట్యా అవసరమని రైతులకు నచ్చచెప్పడం కాంగ్రెస్ కార్యకర్తలకు సులభసాధ్యమే కాగలదు.

దేశ ఆర్థికాభివృద్ధిలో పారిశ్రామిక కార్మికులు ప్రధానపాత్ర వహించవలసి ఉన్నది. కార్మిక సంక్షేమమే కాక, జాతి ఆంతటి శ్రేయస్సు ప్రధాన లక్ష్యంగా కృషి చేయగల సమైక్య కార్మికసంస్థ అత్యంత ప్రయోజనకరమైన పాత్రను నిర్వహించగలదు. భారత జాతీయ కార్మిక కాంగ్రెస్ ఈ లక్ష్యంతోనే కృషిచేస్తున్నప్పటికీ. కాంగ్రెస్ దానికి ఎల్లప్పుడూ తోడ్పడుతూనే వచ్చింది. దేశ ఆర్థికాభివృద్ధి ప్రస్తుతదశలో పారిశ్రామికరంగంలో శాంతి ఎలాగా అవశ్యకమైనదో కాంగ్రెస్ గుర్తించింది.

"అదేవిధంగా వ్యవసాయకూలీల సమస్యకు కూడా ప్రాధాన్యం ఉన్నది. దేశంలో అర్థికంగా దుస్థితిలో ఉన్నవర్గం ప్రజలలో అధికభాగం వ్యవసాయకూలీలు. మానవ సంక్షేమం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం అనే రెండుఅంశాల దృష్ట్యాకూడా వ్యవసాయకూలీలు అన్నివిధాలా కాంగ్రెస్‌సంస్థ సహాయసహకారాలకు అర్హులు దేశ ఆర్థికవ్యవస్థ అభివృద్ధిపరచే కృషిలో వ్యవసాయ కూలీలకు సంఘటిత పరచే లాభ్యతను కాంగ్రెస్ వారుజరుపుచేయాలి."

తెల్లమచ్చలు

మా ప్రఖ్యాతిపహించిన 'డాగ్‌సాఫా' ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగ పోగొట్టుటలో 1925 సం॥ నుండి ప్రఖ్యాతి వహించియున్నది. మూడురోజులు వాడినంతనే మచ్చలు తెలుపుదనం అవ్వైనకొన్నిరోజుల్లోనే పూర్తిగా బాగుచేయు శక్తిగలదు. ఉచితంగ ఒక పాకెట్ మందుఇత్వబడును వకలునుచూచిమోసపోకండి.

Ashoka Treatment Centre,
P. O. Katri Sarai (Gaza)

మైసూరులో కొత్త రైలు మార్గాలు

నిజలింగప్ప విజ్ఞప్తి

బెంగుళూరు, జనవరి 6: వాణిజ్యాభివృద్ధికి, ముఖ్యంగా ఇనుము, మాంగనీసు ఖనిజాల ఎగుమతికి అనుగుణంగా మైసూరు రాష్ట్రంలో వాలా కొత్త రైలుమార్గాల నిర్మాణాన్ని చేపట్టగలందిగా మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప కేంద్ర రైల్వే మంత్రిని కోరారు.

కేంద్ర రైల్వేమంత్రికి వ్రాసిన లేఖలో హుబ్లీ-కార్వార్, కొయ్యూర్-హరిహర్, షిమోగా - భద్రావతి-బిరూర్-మంగళూరు రైలు మార్గాలను హాసన్-మంగళూరు, తలగుప్ప-కార్వార్, చామరాజనగర్-సత్యమంగళం మార్గాలతో కలుపుతూ పెంబటో నిర్మించవలసిందిగాను, హాసన్-హుబ్లీ-గోవా రైలు మార్గాన్ని బ్రాడ్‌గేజ్‌మార్గంగా మార్చవలసిందిగాను శ్రీ నిజలింగప్ప కోరారు.

4 వ ప్రణాళిక ముగిసేలోగా వీటి నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు వీలుగా పైరైలు మార్గాలను పుంజూరు చేయవలసిందిగా శ్రీ నిజలింగప్ప కేంద్ర రైల్వేమంత్రిని కోరారు.

బర్మాలో భారతీయ నిర్బంధితులు

రంగూన్, జనవరి 6: బర్మాలో అక్రమచర్యలు జరిపిన అరోపణంపై నిర్బంధంలో వుంచబడిన మరో 13 మంది భారతీయ నిర్బంధితులు తాము విచారణకు నిలబడమని, భారతదేశం వెళ్లిపోతామని తమ ఇచ్ఛను. అభిప్రాయాన్ని వ్యక్తం చేసివున్నట్లు తెలియవస్తున్నది.

ఇట్లా అని వారు వ్రాసికూడా ఇచ్చారట. అటవంటి "స్టేట్ మెంటు"లపై భారత రాయబారి సమక్షంలో సంతకాలు చేశారట.

డిశంబరు 24 న 12 మంది ఇటువంటి భారతీయులను భారతదేశం పంపించేందుకు జీపునుమీద నడిపివేట్టి వున్నట్లు కొన్ని వార్తలు వచ్చివున్నాయి.

విషమసమస్యలను ధైర్య విశ్వాసాలతో ఎదుర్కోవాలి

69-వ కాంగ్రెస్ మహాసభ ప్రత్యేక సంచికకు కామరాజ్, లాల్‌బహదూర్‌ల సందేశాలు

దుర్గాపూర్, జనవరి 6: దేశం అనేక విషమ సమస్యలను ఎదుర్కొంటూన్న సమయంలో దుర్గాపూర్ కాంగ్రెస్ జరుగుతున్నదనీ, ఈ సమస్యలను ధైర్యవిశ్వాసాలతో ఎదుర్కొనవలసివున్నదనీ కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ అన్నారు.

కాంగ్రెస్ 69 వ మహాసభ సందర్భంలో ప్రచురించబడిన ప్రత్యేక సంచికకు పంపిన సందేశంలో శ్రీ కామరాజ్ ఇంకా ఇట్లా అన్నారు: కొన్ని ప్రాతిపదిక నైతిక విలువలలో ఆచంచలమైన విశ్వాసం కలిగివుండటం చాలా అవసరం. కాలాన్ని నిల్చివప్పుడు

స్కూలు భవనాల గ్రాంటులు

కడప జిల్లా పరిషత్ స్థాయీసంఘం విజ్ఞప్తి

కడప, జనవరి 4: అర్హతనిరూపించి నిర్వహించిన కారణంగా, మంజూరైనా కూడా నిలిపివేయబడిన హైస్కూలు బిల్డింగు గ్రాంటులను, నిబంధనలు సడలించి వెంటనే విడుదల చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ కడప జిల్లాపరిషత్ విద్యా స్థాయీసంఘం తీర్మానించింది.

గత సోమవారం జిల్లా కలెక్టరు శ్రీ సుందరేశన్ అధ్యక్షతన జరిగిన స్థాయీసంఘం సమావేశములో పై తీర్మానమును శ్రీ వి. విజయరామరాజు ప్రతిపాదించారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ డి. ఎస్. రెడ్డి, శ్రీ సుబ్రహ్మణ్యంరెడ్డి తదితర సభ్యులు హాజరయ్యారు.

జిల్లాలోగల హయ్యర్ సెకండరీ, సెకండరీ పాఠశాలల్లో పబ్లిక్ పరీక్షలలో ఎక్కువశాతం ఫలితాలను సాధించిన స్కూలుకు రోలింగు షీల్డును బహూకరించాలని, హయ్యర్ సెకండరీ స్కూళ్ళ విభాగానికి ఒకషీల్డు, సెకండరీ స్కూళ్ళ విభాగానికి ఒకషీల్డు బహూకరించాలని తీర్మానించడమైనది.

వికేంద్రీకరణ ఎన్నికలు జరుపుకున్న పంచాయితీలకు పంచాయితీ సమితులకు బ్రతుత్వము బహుమతిగా యిస్తానన్న పైకమును గ్రామాలలో సాధిమిన పాఠశాలలకట్టడాలకు వినియోగించాలని విజ్ఞప్తి చేస్తూ మరో తీర్మానం ఆమోదించబడినది.

మాధవరంలోగల బాల బాలికల మిడిల్ స్కూలును పాఠశాల సంవత్సరంనకు నిర్వహించుటకు, జమ్మలమడుగులోని బారికోన్నతి పాఠశాలలో సంగీతం, కుట్టుపని సబ్జెక్టులకు ఇద్దరు టీచర్లను నియమించుటకు, నందలూరు హయ్యర్ సెకండరీ పాఠశాలకు క్లాస్ పుస్తకాల కొనుగోలుకు హెడ్మాస్టరు కోరిన మొత్తమును మంజూరుచేయుటకు, అరకటేముల హైస్కూలుకు లైబ్రరీ, అటెండరు పోస్టును మంజూరుచేయుటకు కూడ స్థాయీసంఘం తీర్మానించినట్లు తెలుస్తున్నది.

పంటలకు ధరల కమిషన్

సుబ్రహ్మణ్యం వివరణ

కలకత్తా, జనవరి 6: కేంద్రప్రభుత్వం త్వరలోనే వ్యవసాయపు సరుకుల ధరల కమిషన్ త్వరలో నియమిస్తుందని, కమిషను వ్యవసాయపువంటల, వ్యవసాయేతరవస్తువుల ధరల మధ్యవుండదగు సంబంధం మొదలుగాగల విషయాలను దృష్టిలోవుంచుకొని పనిచేస్తుందని ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న ఇచ్చట తెలియజేశారు.

ఈ సంఘం నివేదికవచ్చే వంటలకాలం లోపాటికి అందవచ్చు నిన్న అభిప్రాయాన్నికూడా ఆయన ఈ సందర్భంలో వ్యక్తంచేశారు.

నిన్న కలకత్తాలో చట్టబద్ధమైన లేవింగ్‌కు ఆయన ప్రారంభోత్సవంచేశారు: అసంద ర్భంలో మాట్లాడుతూ ఈ కమిషన్ ఏర్పాట్లు ఆధారం ప్రభుత్వం రైతుకు సరియైన ప్రతిఫలం ముట్టచెప్పడం, ప్రత్యాహం కల్పించడం మొదలైన విషయాలను శాస్త్రయుక్తంగా ఆలోచించి, అవి ఎట్లాచెస్తే బాగుంటుందో సాధ్యమైనంతవరకు సూచించగలుగుతుందని కూడా ఆయన విశదంచేశారు.

రాష్ట్రంలో మిగులు పంటలెక్కింపు

వివరించాలని మంత్రికి తెన్నేటి విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక ప్రతినిధి')

హైదరాబాదు, జనవరి 5: ఈ ఏడాది 11లక్షల టన్నుల ఆహారధాన్యాల మిగులు ఎలా సాధ్యమయిందో తెలుపవలసిందిగా కోరుతూ వ్యవసాయమంత్రి శ్రీ బలరాము రెడ్డి పేర శ్రీ తెన్నేటి విశ్వనాథం ఒక లేఖ వ్రాశారు.

అందులో ఇంకా ఇలా వున్నది:

"ఉత్పత్తి: పంట కోతలపద్ధతి మచ్చుకు కొన్నిచోట్ల గురించి ఆ లెఖ్ఖలు ఆధారంగా పెంచుకుంటూపోతే సరియైన మొత్తం లెఖ్ఖ తెలుస్తుందని మీరు భావిస్తున్నారా? వేర్వేరు బస్తాల లెఖ్ఖన చూసినా బోలెడు తేడా వస్తుంది."

"మిగులు లెఖ్ఖింపు: ఎంతమంది పెద్దవారని లెఖ్ఖలోకి తీసుకున్నారు? ఉమ్మడి మద్రాసులో ప్రతి 100 మందికి 82 పెద్ద యూనిట్లు లెఖ్ఖవేశారు. ఇప్పుడు ఏ పద్ధతి అనుసరిస్తున్నారు? ఐక్యరాజ్యసమితి సంస్థ ఒకటి 100 మందికి 61 యూనిట్లు చాలునని లెఖ్ఖవేసినట్లు తెలిసింది. ఇది సరియైన లెఖ్ఖగాదు. పైగా రోజుకు పెద్దవారికి ఎంత చాలునని లెఖ్ఖవేశారు. జైళ్ళల్లో వున్నప్పుడు మనలో కఠినశ్రమ విధించబడిన వారికి 20 ఔన్సులు బియ్యం, సాధారణశిక్ష పడినవారికి 16 ఔన్సులు బియ్యం ఇచ్చేవారు. కేంద్రప్రభుత్వం 15 ఔన్సుల బియ్యం 3 ఔన్సుల పప్పులు ఇవ్వాలని గట్టిగా కోరినట్లు తెలియవచ్చింది. ఇదివరలో 20 ఔన్సులు బియ్యంగాక విడిగా పప్పుదినుసులను కూడా లెఖ్ఖవేసి ఇచ్చేవారు. మరి ఈ పద్ధతిలో ఆంధ్రప్రభుత్వం లెఖ్ఖవేసిందా?"

"కనుక ఏదో మనకు 11 లక్షల టన్నులు మిగులు వుంటుందని లెఖ్ఖలు వేసుకుంటూ పోవడం ప్రజలకు మేలుకంటె కీడే ఎక్కువ చేస్తుంది. కేంద్రంలో వున్నవారు లెఖ్ఖలు పెంచడం, ఇందుకుగాను వాడకపు యూనిట్లను తక్కువగావేయడం చేస్తున్నారు. ఇదే పద్ధతిని పంటలకోతల మాదిరి లెఖ్ఖలు ఆధారంగా వూహిస్తున్నారు. కనుక దీన్నిగురించి వివరాలు తెలుపవలసిందిగా కోరుతున్నాను."

బట్టల దిగుమతిపై పరిమితి విధింపు

బరిష్ రిపబ్లిక్ చర్య

లండన్, జనవరి 5: భారత్, పాకిస్తాన్ దేశాలతోసహా మొత్తం 16 దేశాలనుండి చేసుకునే బట్టల దిగుమతులను పరిమితం చేయటానికి బరిష్ రిపబ్లిక్ నిశ్చయించుకున్నదని ప్రభుత్వం ప్రకటించింది.

ఈ 16 దేశాలు జపాను, చెకోస్లోవాకియా, రుమేనియా, యుగోస్లావియా, సోవియెట్ యూనియన్, తూర్పుజర్మనీ, హాంగేరీ, పోలెండ్, బల్గేరియా, హాంగ్‌కాంగ్, చైనా, తైవాన్, మలేసియా, మకావో, భారత్, పాకిస్తాన్.

ఈ ఏడాది ఫిబ్రవరి, డిశంబరు నెలలమధ్య ఆ దేశాలనుండి బరిష్ రిపబ్లిక్‌లోని 1,00,000 స్క్వేర్డింగుల ఖరీదైన నూలు, తయారైన బట్టలు, 120 లక్షల చదరపు గజాల వస్త్రాలకు మించరాకూడదు. ఆ విధముగా బరిష్‌ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది.

మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలు

4 పథకాలలో ప్రాధాన్యం

పరంజోతి, జనవరి 2: రాష్ట్ర పథకాలలో మైనర్ ఇరిగేషన్ కార్యక్రమానికు అత్యధిక ప్రాధాన్యత యివ్వబడినదని పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చెప్పారు.

రోళ్లకట్టు, మదనతుర్తి, ఉగ్గంపల్లి గ్రామాలవద్ద అకేరు పరిపై మూడు ఆనకట్టల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరము ఇక్కడ జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి పై విషయాన్ని వెల్లడించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు. "మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలను త్వరగా పూర్తి చేయవన్ను. మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలను అమలు జరుపడంవల్ల స్వల్పకాలంలోనే ప్రయోజనాలుంటాయి. ఒక్కవరంగల్ జిల్లాలోనే సాలీనా రు 20 లక్షలు మైనర్ ఇరిగేషన్ పనులకుగాను ఖర్చుచేయడం జరుగుతున్నది.

రు 30-35 లక్షలు ఖర్చుకాగల మధ్యరకం ప్రాజెక్టును అకేరుపై నిర్మించాలని మొదట ప్రతిపాదించబడినది. ఆ ప్రాజెక్టును నిర్మిస్తే మునిగిపోయే భూముల స్వంతదారులనుండి విజ్ఞాపనలు వచ్చినందున ఆ మధ్యరకం ప్రాజెక్టును విరమించుకోవడమైనది. అకేరుపై 4 ఆనకట్టలు నిర్మించాలని దరిమిలా ప్రతిపాదించబడినది. అందులో 3 ఆనకట్టలకు మంజూరు లభించింది."

అక్కుళ్లు బియ్యం ఎగుమతి బంద్

కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ల సమావేశంలో సూచన

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, జనవరి 6: ఈ మాసం వచ్చేవంటతాలూకు అక్కుళ్లు బియ్యం రాష్ట్రం దాటిపోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించబడినదని తూర్పు గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ అసదుల్లా నయీద్ చెప్పారు.

విజయవాడలో జరిగిన కలెక్టర్ల సమావేశంలో పై సూచన చేయబడినదని కలెక్టరు చెప్పారు.

25 వేల టన్నుల బియ్యం నిల్వచేసేందుకు సీలుగా రాజమండ్రివద్ద భవలేశ్వరములో గిడ్డంగి నిర్మించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము స్థలాన్ని సేకరించిందని, 6 మాసాలలో గిడ్డంగి నిర్మాణము పూర్తికావచ్చునని, బియ్యం నిల్వచేసేందుకు గోదాముల కొరత తీర్చడానికి ప్రభుత్వము సర్వవిధాల కృషి చేస్తున్నదని, బియ్యం సేకరణను ప్రభుత్వం పూర్తిగా మానెయ్యాలనే నలభై పాటిస్తే ప్రమాదాలకు దారితీస్తుందని కలెక్టరు అన్నారు.

ఆహారపదార్థాల విషయమై చర్య తీసుకున్నట్లే బియ్యం కర్రీ విషయమైకూడా చర్య తీసుకునే అధికారము కలెక్టరుకు వుండాలనే సూచనతో కలెక్టరు ఏకీభవించారు.

లైసెన్సుదారులు అక్కుళ్లుకాక మిగిలిన సన్నరకాల బియ్యంకూడా కంట్రోలు ధరలకు అమ్ముటకు చర్యతీసుకోవాలన్న నలభైకూడా పాటిస్తామంటూ, ఇంతవరకు లైసెన్సు లేకుండా ఆహారధాన్యాలు అమ్మినందుకు, నిల్వలను ప్రకటించనందుకు 5 గురిపై చర్య తీసుకోబడినట్లు కలెక్టరు వెల్లడించారు.





Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad, Phone: Madras: 29766, 29767 & 21747 Hyderabad: 42703